teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు ... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 158 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | మంగళవారం | 1 అక్టోబర్ 2024 | పేజీలు : 08 | వెల ‘5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## విద్యాసంస్థలకు 13 రోజుల పాటు దసరా సెలవులు

### అక్టోబర్ 2 నుంచి 14 వరకు సెలవులు




తెలంగాణ బ్యూరో, సెప్టెంబర్ 30 (తీన్మార్ న్యూస్): విద్యార్థులకు ఒకటీ.. రెండు రోజులు సెలవులు వచ్చాయంటే చాలు వారికి పండగే, ఎగిరి గంతేస్తుంటారు. ఈ సెప్టెంబర్ నెలలో విద్యార్థులకు చాలా సెలవులు వచ్చాయి. ఇప్పుడు దసరా పండగ రాబోతోంది. దసరా సెలవులు పేరు చెప్పగానే విద్యార్థుల ముఖాలు వెలిగిపోతున్నాయి. ఎందుకంటే సెలవుల్లో కుటుంబంతో కలిసి ఊళ్లకు వెళ్లి

మిగతా 2 లో

# నేటి నుంచి మారనున్న బ్యాంకింగ్ రూల్స్





### కార్యకలాపాలపై ప్రభావం చూపే అవకాశం: నిపుణులు

అక్టోబర్ 1వ తేదీ నుంచి పలు బ్యాంకింగ్, ట్యాక్స్ రూల్స్ మారనున్నాయి. ఇవి వినియోగదారుల పెట్టుబడులపై, బ్యాంకింగ్ కార్యకలాపాలపై ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ప్రభావం చూపించే అవకాశం ఉందని ఆర్థికరంగ నిపుణులు తెలిపారు. అందుకే వాటి గురించి తప్పకుండా తెలుసుని ఆర్థికపరమైన వ్యవహారాలు చక్కబెట్టుకోవాలని అంటున్నారు. ఇక ఫైనాన్స్ విషయంలో అప్రమత్తంగా ఉండాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కూడా చెబుతోంది.

.. వివరాలు 2లో



## గణనీయంగా పెరిగిన రాష్ట్ర ప్రభుత్వ పన్ను ఆదాయం




### ఒక్క నెలలోనే రూ.13వేల కోట్ల పన్ను రాబడి

30 శాతానికిపైగా ఆదాయం పెరిగినట్లు సర్కారు వివరణ

ఆదాయ, వ్యయ నివేదికను కాగ్ కు సమర్పించిన రాష్ట్ర ప్రభుత్వం

ఆగస్టు నెలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పన్ను ఆదాయం గణనీయంగా పెరిగింది. ఆ నెలలో సర్కారుకు ఏకంగా రూ.13వేల కోట్ల పన్ను రాబడి వచ్చింది. అంతకుముందు నెల (జులై)లో పన్ను రాబడి రూ.10వేల కోట్ల లోపే ఉంది. ఈమేరకు ఆదాయ, వ్యయ వివరాలతో కూడిన ఓ నివేదికను కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్(కాగ్)కు రాష్ట్ర ప్రభుత్వం సమర్పించింది.

తెలంగాణ బ్యూరో, సెప్టెంబర్ 30 (తీన్మార్ న్యూస్): ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25)లో ఇప్పటిదాకా అత్యధిక పన్ను రాబడి ఆగస్టు నెలలోనే వచ్చిందని తెలిపింది. జూన్‌లో రూ.12,190 కోట్లు, జులైలో రూ.9,965 కోట్లు మేర పన్నురాబడి వచ్చిన విషయాన్ని నివేదికలో ప్రస్తావించింది. జులైతో పోలిస్తే ఆగస్టులో పన్ను రాబడి గణనీయంగా 30శాతానికిపైగా పెరిగిందని రాష్ట్ర సర్కారు తెలిపింది. ఈ ఆర్థిక సంవత్సరం (2024-25) మొదటి 5నెలల్లో (ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు) రాష్ట్ర

మిగతా 2 లో

## కుటుంబ సభ్యులు అంగీకరిస్తేనే ఫొటో తీయాలి

### డిజిటల్ కార్డులపై అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష



హైదరాబాద్, సెప్టెంబర్ 30 (తీన్మార్ న్యూస్): కుటుంబ డిజిటల్ కార్డులపై అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సచివాలయం వేదికగా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిజిటల్ కార్డుల కోసం సేకరించే వివరాలను అధికారులు సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ అక్టోబరు 3వ తేదీ

మిగతా 2 లో



## గాంధీ భవన్లో భావోద్వేగానికి గురైన మంత్రి కొండా సురేఖ

సోషల్ మీడియా ట్రోలింగ్‌పై ఆగ్రహం వ్యక్తం

ఇకపై పోస్టులు పెడితే ఊరుకునేది లేదంటూ వార్నింగ్

హైదరాబాద్, సెప్టెంబర్ 30 (తీన్మార్ న్యూస్): తనపై సోషల్ మీడియాలో జరుగుతున్న ట్రోలింగ్‌పై తీవ్రస్థాయిలో స్పందించారు తెలంగాణ మంత్రి

మిగతా 2 లో



## తిరుమల లడ్డూ వివాదంపై సుప్రీంకోర్టు కీలక ప్రశ్నలు

ప్రసాదంలో కల్తీ నెయ్యి కలిసిందని ఎలా చెప్పగలరు..?

న్యూ ఢిల్లీ, సెప్టెంబర్ 30 (తీన్మార్ న్యూస్): సంచలనంగా మారిన తిరుమల లడ్డూ వివాదంపై సుప్రీంకోర్టు కీలక ప్రశ్నలు లేవనెత్తింది. విచారణ సందర్భంగా ప్రభుత్వ తరుపు న్యాయవాదికి పలు ప్రశ్నలు సంధించింది. ప్రసాదంలో కల్తీ నెయ్యి కలిసిందని ఖచ్చితంగా ఎలా చెప్పగలరు? నెయ్యి రిపోర్ట్‌పై సెకండ్ ఒపీనియన్ తీసుకున్నారా? అని

మిగతా 2 లో

## మెట్రో ప్రయాణికులకు ఓ బ్యాడ్ న్యూస్.. ఓ గుడ్ న్యూస్

### ఈ మేరకు హైదరాబాద్ మెట్రో నిర్ణయం



హైదరాబాద్, సెప్టెంబర్ 30 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ మెట్రో ప్రయాణికులకు ఒక శుభవార్త అదే సమయంలో ఒక బ్యాడ్ న్యూస్ చెప్పింది. ఇక శుభవార్త విషయానికొస్తే.. మెట్రో రైల్ ఆఫర్లను పొడగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న పలు ఆఫర్లను 2025 మార్చి 31 వరకు ఆఫర్లను పొడిగించినట్లు

మిగతా 2 లో



## జనరల్ ర్యాంకింగ్ లిస్ట్‌తో డీఎస్సీ ఫలితాలు విడుదల

వచ్చే నెలలోనే ఉండనున్న సర్టిఫికేట్ వెరిఫికేషన్ ప్రక్రియ

1:3 నిష్పత్తిలో అభ్యర్థుల మెరిట్ జాబితాను ప్రకటించే అవకాశం

తెలంగాణ బ్యూరో, సెప్టెంబర్ 30 (తీన్మార్ న్యూస్): ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న డీఎస్సీ ఫలితాలు రానే వచ్చాయి. తెలంగాణ డీఎస్సీ 2024 ఫలితాలు సోమవారం విడుదల అయ్యాయి. సచివాలయంలో ఉదయం 11 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ డీఎస్సీ ఫలితాలను విడుదల చేశారు. జనరల్ ర్యాంకింగ్ లిస్ట్ ను ప్రభుత్వం విడుదల చేశారు. ప్రస్తుతం డీఎస్సీ జనరల్ ర్యాంకింగ్ జాబితాలు విడుదల చేయగా నేడు జిల్లాలకు జాబితా రానుంది. వచ్చే నెలలోనే సర్టిఫికేట్ వెరిఫికేషన్ ఉండనుంది. తెలంగాణ

మిగతా 2 లో

### దసరాకు ఊళ్లకెళ్లే ప్రయాణికుల కోసం

## ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

హైదరాబాద్, సెప్టెంబర్ 30 (తీన్మార్ న్యూస్): మరో పదిరోజుల్లో దసరా పండుగ రాబోతోంది. స్కూళ్లకు దసరా సెలవులు కూడా ప్రకటించేశారు. అక్టోబర్ 2 నుంచి అక్టోబర్ 15 వరకు స్కూళ్ల సెలవులు ప్రకటించింది ప్రభుత్వం దీంతో పిల్లలకు

మిగతా 2 లో

## హైడ్రా పేదల నివాసాల జోలికి వెళ్లదు

కూల్చివేతలన్నీ హైడ్రావి కాదని స్పష్టం

హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ వెల్లడి



హైదరాబాద్, సెప్టెంబర్ 30 (తీన్మార్ న్యూస్): హైడ్రా అంటే కూల్చివేతలే కాదని కమిషనర్ ఏవీ రంగనాథ్ అన్నారు. హైడ్రా పరిధి ఔటర్ రింగు రోడ్డు వరకే అని ఆయన తెలిపారు. నగరంలోనే కాదు రాష్ట్రంలో ఆఖరకు ఇతర

మిగతా 2 లో




### సైబర్ నేరగాళ్ల ఆట కట్టించేందుకు

## రంగంలోకి సీబీఐ

ఆపరేషన్ చక్ర పేరుతో ఆన్లైన్ అక్రమార్కుల ఆటలకు చెక్

దేశంలోని నాలుగు ప్రధాన నగరాల్లో సోదాలు

హైదరాబాద్, సెప్టెంబర్ 30 (తీన్మార్ న్యూస్): సైబర్ నేరగాళ్ల ఆట కట్టించేందుకు సీబీఐ రంగంలోకి దిగింది. ఆన్‌లైన్ టెక్నాలజీని అడ్డుపెట్టుకుని డబ్బులు కొట్టేస్తున్న అక్రమార్కుల భరతం పడుతోంది. ఆపరేషన్ చక్ర'

మిగతా 2 లో

## హైడ్రా చాలా హడావుడి చేస్తోంది

నిర్వాసితులను కొత్త ఇండ్లలోకి షిఫ్ట్‌చేసిన తర్వాతే కూల్చివేయాలి

సీపీఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ



హైదరాబాద్, సెప్టెంబర్ 30 (తీన్మార్ న్యూస్): హైడ్రా చాలా హడావుడి చేస్తోందని.. మూసీ నిర్వాసితులను కొత్త ఇండ్లలోకి షిఫ్ట్‌చేసిన తర్వాత కూల్చివేతలు చేపట్టాలని సీపీఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ సూచించారు. వన్ నేషన్ పేరుతో హక్కులను కాలరాస్తూ ఆర్డినెన్సులు తీసుకొచ్చే ఆలోచనలను కేంద్రం చేస్తోందని తీవ్ర

మిగతా 2 లో

# అక్రమంగా తరలిస్తున్న 138 కేజీల గంజాయిని స్వాధీనం

**తరలిస్తున్న వ్యక్తిని ఆరెస్ట్ చేసిన అధికారులు కార్, గంజాయిని సీజ్**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సెప్టెంబర్ 30 (తీన్మార్ న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో భారీగా గంజాయిని స్వాధీనం చేసుకున్నారు ఎక్సైజ్ అధికారులు. పక్కా సమాచారం మేరకు పాత మార్కెట్ లో తనిఖీలు నిర్వహించిన ఎక్సయిజ్ ఎన్ఫోర్స్ మెంట్ అధికారులు స్విఫ్ట్ డిజైర్ కార్ లో అక్రమంగా తరలిస్తున్న సుమారు 138 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. గంజాయిని తరలిస్తున్న వ్యక్తిని ఆరెస్ట్ చేసిన అధికారులు కార్, గంజాయిని సీజ్ చేశారు. పట్టుబడ్డ గంజాయిని ఒరిస్సా రాష్ట్రం మల్కనగిరి నుండి మహారాష్ట్ర కు తరలిస్తున్నట్లుగా గుర్తించారు అధికారులు. అధికారులు స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ 37 లక్షల 50 వేల రూపాయలుగా ఉంటుందని తెలిపారు. ఒక సెల్ ఫోన్ ను సీజ్ చేశామని.. గంజాయితో పట్టుబడ్డ వ్యక్తిని అరెస్టు చేసి కేసు నమోదు చేశామని, అతను ఇప్పటికే పలు గంజాయి అక్రమ రవాణా కేసుల్లో నిందితునిగా ఉన్నట్లు అధికారులు తెలిపారు.

## కుటుంబ సభ్యులు అంగీకరిస్తేనే ఫొటో తీయాలి

**మొదటి పేజీ తరువాయి**

నుంచి 7వ తేదీ వరకు పైలట్ ప్రాజెక్టు క్షేత్రస్థాయి పరిశీలన చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో క్షేత్రస్థాయి పరిశీలన చేయాలని అన్నారు. కుటుంబ సభ్యులు అంగీకరిస్తేనే సర్వేలో భాగంగా ఆ కుటుంబం ఫొటో తీయాలని చెప్పారు. ప్రభుత్వ రికార్డుల ప్రకారం గుర్తించిన కుటుంబాన్ని నిర్ధారించాలని అన్నారు. కొత్త సభ్యులను జతచేసి.. చనిపోయిన వారిని తొలగించాలని సూచించారు. మరోవైపు.. ఫ్యామిలీ డిజిటల్ కార్డుల రూపకల్పనపై కసరత్తు వేగవంతమైంది. ఇదే కార్డు అటు రేషను అవసరాలతో పాటు ఆరోగ్యం, సంక్షేమ పథకాలకు కూడా వర్తిస్తుందని సీఎం రేవంత్ ఇప్పటికే స్పష్టం చేశారు. ఈ కార్డులపై కుటుంబ యజమానిగా మహిళ పేరునే పెట్టాలనే నిర్ణయం జరిగింది. ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గంలోని ఒక పట్టణ, మరో గ్రామీణ ప్రాంతాన్ని ఎంపిక చేసుకుని పైలట్ ప్రాజెక్టుగా అక్టోబరు 3 నుంచి కుటుంబాలను నిర్ధారించడానికి ఇంటింటి సర్వే చేసి వివరాలను సేకరించాలని స్పష్టం చేశారు. పూర్తిగా గ్రామీణ స్వభావంతో కూడిన నియోజకవర్గాల్లో రెండు గ్రామాలను ఎంపిక చేసుకోవాలని సూచించింది. గ్రామీణ ప్రాంతాల్లో ఆర్డీవో, పట్టణ ప్రాంతాల్లో జోనల్ కమిషనర్ స్థాయి అధికారులను పర్యవేక్షకులుగా నియమించాలని సీఎం రేవంత్ స్పష్టం చేశారు.

## గాంధీ భవన్లో భావోద్వేగానికి గురైన మంత్రి కొండా సురేఖ

**మొదటి పేజీ తరువాయి**

కొండా సురేఖ. ఇటీవల జరిగిన ఓ కార్యక్రమంలో బీజేపీ నేత, మెదక్ ఎంపీ రఘునందన్ రావు మంత్రి కొండా సురేఖ మెడలో నూలు దండా వేశారు. దీనిపై కొందరు సోషల్ మీడియాలో ట్రోల్ చేశారు. అయితే ఇదంతా బీఆర్ఎస్ పనే అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు కొండా సురేఖ. మహిళనని కూడా చూడకుండా బీఆర్ఎస్ నేతలు దారుణంగా సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ క్రమంలో ఆమె తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. కవిత జైలులో ఉన్నప్పుడు తాము ఇదే రకంగా ట్రోల్ చేశామా అని ప్రశ్నించారు. మహిళలంటే కేటీఆర్కు మొదటి నుంచి చులకనే అని బీఆర్ఎస్ పార్టీలో ఉన్నప్పుడు తనను ఇలాగే అగౌరపరిస్తే ఆ పార్టీ నుండి బయటకు వచ్చానని తెలిపారు. ఇకపై సోషల్ మీడియాలో పోస్టులు పెడితే ఊరుకునేది లేదని వార్నింగ్ ఇచ్చారు. సోషల్ మీడియాలో ట్రోలింగ్పై సైబర్ క్రైమ్ అధికారులకు ఫిర్యాదు చేశామన్నారు. అనుచిత పోస్టు పెట్టిన బీఆర్ఎస్కు తన శాపం తప్పకుండా తగులుతుందన్నారు. అంతకుముందు దీనిపై నిరసన తెలిపేందుకు కొందరు కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్ భవన్ దగ్గరకు వెళ్లడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. తెలంగాణ భవన్ దగ్గర బీఆర్ఎస్ దిష్టిబొమ్మ దహనం చేసేందుకు కాంగ్రెస్ శ్రేణులు యత్నించాయి. అయితే వారిని బీఆర్ఎస్ నేతలు అడ్డుకున్నారు. దీంతో ఇరువర్గాల మధ్య తోపులాట, వాగ్వాదం చోటు చేసుకుంది. ఇరు పార్టీల కార్యకర్తలు పరస్పరం దాడులు చేసుకున్నారు. పోలీసులు రంగంలోకి దిగి పరిస్థితిని అదుపు చేశారు.

## హైడ్రా చాలా హడావుడి చేస్తోంది

**మొదటి పేజీ తరువాయి**

ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే జరిగితే ప్రజాస్వామ్యం ఉండదని హెచ్చరించారు. రాజ్యాంగాన్ని పూర్తిగా నాశనం చేసేందుకు ఎన్డీఏ ప్రభుత్వం ప్రయత్నాలు తీవ్రంగా చేస్తోందని ఆరోపించారు. ఈ విషయంపై దేశవ్యాప్తంగా పోరాటానికి సిద్ధమవుతామని వార్నింగ్ ఇచ్చారు. హైదరాబాద్లోని సీపీఐ పార్టీ ఆఫీసులో ఆయన మీడియాతో మాట్లాడుతూ 'చెరువులు, కుంటలు ఉంటే భూగర్భ జలాలు పెరుగుతాయి. కమర్షియల్ కాంప్లెక్స్లు, అక్రమ నిర్మాణాలు కూల్చితే పెద్దగా సమస్యే లేదు. మూసీ పరివాహక ప్రాంతంలోని నిర్వాసితులకు ప్రత్యామ్నాయ మార్గాలు చూపించి మూసీ ప్రక్షాళన చేయాల్సిందే. కొంతమంది అడ్డు పడుతారు.. సమస్య ఉంది కాబట్టి వ్యతిరేకిస్తరు. పేదలకు ప్రత్యామ్నాయాలు చూపకుండా కూల్చోద్దు. దేశంలో మౌలిక సదుపాయాల కొసం విపరీతంగా ఖర్చు చేస్తున్నారు. ఎక్స్ప్రెస్ హైవేలో సైడ్స్లో చాలా హైట్లో గోడలు కడుతున్నరు. రైతుల భూములు చుట్టూ ఉంటాయి.. వారు ఎక్కడ నుంచి నడవాలి? తాత్కాలిక ఉపశమనం కోసం అక్కడక్కడ గ్యాప్ ఇస్తున్నారు. కానీ దేశవ్యాప్తంగా ఎక్స్ ప్రెస్ వేలలో రైతులకు ఇబ్బందులు లేకుండా చేయాలనేదే మా ప్రధాన డిమాండ్. సర్వీస్ రోడ్ ఉండాల్సిందే. అభివృద్ధి జరగాలి.. అంటే.. అదాని అభివృద్ధి కాదు. అందుకే కేంద్ర మంత్రి నితిన్ గడ్కారీకి లేఖ రాశాం. రైతులకు అన్యాయం చేస్తే మా పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనకు దిగుతం' అని నారాయణ హెచ్చరించారు.

## దసరాకు ఊళ్లకెళ్లే ప్రయాణికుల కోసం ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

**మొదటి పేజీ తరువాయి**

వరుస సెలవులు నేపథ్యంలో ఊరెళ్లేందుకు సిద్ధమయ్యారు ప్రజలు. తమ స్వంత గ్రామాల్లో పండగను జరుపుకునేందుకు తెలంగాణ ప్రజలు వెళ్లనున్నారు. రైళ్లు, బస్సులు, స్వంత వాహనాలల్లో తమ గ్రామాలకు వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. అయితే అనేక మంది పల్లెబాట పట్టేందుకు ఆర్టీసీ బస్సులను ఎంచుకుంటారు. పెద్ద ఎత్తున ప్రజలు సొంతూళ్లకు వెళ్లనున్న నేపథ్యంలో ఆర్టీసీ కీలక నిర్ణయం తీసుకుంది. ఊర్లకు వెళ్లే వారి కోసమే తెలంగాణ ఆర్టీసీ ప్రత్యేక బస్సులను సిద్ధం చేసింది.

## హైడ్రా పేదల నివాసాల జోలికి వెళ్లదు

**మొదటి పేజీ తరువాయి**

రాష్ట్రాల్లో కూల్చివేతలను కూడా హైడ్రాకు ఆపాదించి సామాజిక మాధ్యమాలు ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని అన్నారు. హైడ్రా పేదల నివాసాల జోలికి వెళ్లదని ఏవీ రంగనాథ్ తెలిపారు. అలాగే నివాసం ఉంటే ఆ ఇళ్లను కూల్చదని చెప్పారు. కూల్చివేతలన్నీ హైడ్రావి కాదని స్పష్టం చేశారు. ప్రజలు, సామాజిక మాధ్యమాలు ఈ విషయాన్ని గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. ప్రకృతి వనరుల పరిరక్షణ, చెరువులు, కుంటలు, నాలాలను కాపాడటం, వర్షాలు, వరదల సమయంలో రహదారులు, నివాస ప్రాంతాలు మునిగిపోకుండా చర్యలు తీసుకోవడం తమ బాధ్యత అని పేర్కొన్నారు. మూసీ నదికి ఇరువైపులా సర్వేలతో హైడ్రాకు సంబంధం లేదని కమిషనర్ ఏవీ రంగనాథ్ తెలిపారు. అక్కి నివాసితులను హైడ్రా తరలించడం లేదని చెప్పారు. అక్కడ ఎలాంటి కూల్చివేతలను హైడ్రా చేపట్టడం లేదని పేర్కొన్నారు. మూసీ పరివాహక ప్రాంతంలోని ఇళ్లపై హైడ్రా మార్కింగ్ చేయడం లేదని స్పష్టం చేశారు. మూసీ సుందరీకరణ ప్రత్యేక ప్రాజెక్టు అని.. దాన్ని మూసీ రివర్ఫ్రంట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చేపడుతోందని తెలిపారు.

## సైబర్ నేరగాళ్ల ఆట కట్టించేందుకు రంగంలోకి సీబీఐ

**మొదటి పేజీ తరువాయి**

పేరుతో తనిఖీలకు దిగింది. దేశంలోని నాలుగు ప్రధాన నగరాల్లో సోదాలు నిర్వహించింది. హైదరాబాద్, విశాఖతో పాటు పుణె, అహ్మదాబాద్లో ముమ్మరంగా తనిఖీలు చేపటింది. హైదరాబాద్లో ఐదుగురు, విశాఖలో 11 మంది సైబర్ నేరగాళ్లను అరెస్ట్ చేసింది. భారీగా నగదు, ఎలక్ట్రానిక్ వస్తువులను స్వాధీనం చేసుకుంది. దేశవిదేశాల్లో ఉన్న వారిని ఈ క్రిమినల్స్ టార్గెట్ చేసినట్లు సీబీఐ గుర్తించింది. మొత్తం 170 మంది సైబర్ నేరగాళ్లను పట్టుకునేందుకు అధికారులు ప్రయత్నం చేస్తున్నారు. ఇంటర్పోల్ ఇచ్చిన సమాచారంతో విశాఖలో వీసీ ఇన్ ఫ్రా మ్యాట్రిక్స్, అత్రియా గ్లోబల్ సర్వీసెస్తో పాటు హైదరాబాద్లో వీఏజెక్ సొల్యూషన్స్లో సీబీఐ అధికారులు సోదాలు నిర్వహించారు.

# గణనీయంగా పెరిగిన రాష్ట్ర ప్రభుత్వ పన్ను ఆదాయం







**మొదటి పేజీ తరువాయి**

సర్కారుకు వచ్చిన మొత్తం పన్ను రాబడి రూ.57,772 కోట్లు. రాష్ట్ర బడ్జెట్ అంచనాలతో పోలిస్తే ఇది 35శాతం ఎక్కువే.

- తెలంగాణ ప్రభుత్వానికి ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు రూ.20,500 కోట్ల జీఎస్టీ వసూళ్లతో పాటు స్టాంపులు, రిజిస్ట్రేషన్ల ద్వారా రూ.6,390 కోట్లు, అమ్మకపు పన్ను ద్వారా రూ.13,487 కోట్లు లభించాయి. ఆబ్కారీ శాఖ నుంచి రూ.7,806 కోట్లు, కేంద్ర పన్నుల నుంచి రూ.6,220 కోట్లు, ఇతర పన్నుల ద్వారా రూ.3,316 కోట్లు వచ్చాయి.
- ఈ ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రానికి రూ.2,21,242 కోట్ల రాబడి వస్తుందని అంచనా వేశారు. అయిత్తే తొలి ఐదు నెలల్లో (ఏప్రిల్ %-% ఆగస్టు) 28శాతం (రూ.61,618కోట్లు) మేర రాబడి ఖజానాలో జమ అయింది.
- ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం నుంచి గ్రాంట్ల రూపంలో తెలంగాణ ప్రభుత్వానికి రూ.2,447 కోట్లు వచ్చాయి. రాష్ట్ర బడ్జెట్లో అంచనా వేసిన దానిలో ఇది 11శాతం మాత్రమే.
- ఈ ఆర్థిక సంవత్సరంలో మొత్తం రూ.50వేల కోట్ల అప్పులు చేయాల్సి వస్తుందని రాష్ట్ర సర్కారు అంచనా వేసింది. అయితే గత ఐదు నెలల్లో రూ.29,449 కోట్ల అప్పులు చేసింది. అంటే అంచనావేసిన దాంట్లో 60 శాతం అప్పును ఇప్పటికే తీసుకున్నారు.
- తెలంగాణ ప్రభుత్వం ఖర్చుల విషయానికి వస్తే.. గత ఐదు నెలల్లో రూ.85,467 కోట్లు ఖర్చు చేసింది. ఉద్యోగుల వేతనాలకు రూ.18,152 కోట్లు, వడ్డీ చెల్లింపులకు రూ.10,497 కోట్లు, పెన్షన్లకు రూ.11,641 కోట్లు, రాయితీల చెల్లింపులకు రూ.5,398 కోట్లను వెచ్చించింది.
- ఈ ఆర్థిక సంవత్సరంలో ఆగస్టు నెలాఖరు నాటికి తెలంగాణ రెవెన్యూ లోటు రూ.15,521 కోట్లు, ఆర్థిక లోటు రూ.29,449 కోట్లు, ప్రాథమిక లోటు రూ.18,952 కోట్లు ఉంది.

## నేటి నుంచి మారనున్న బ్యాంకింగ్ రూల్స్

తెలంగాణ బ్యూరో, సెప్టెంబర్ 30 (తీన్మార్ న్యూస్): పోస్ట్ ఆఫీస్ ప్రావిడెంట్ ఫండ్ (పీపీఎఫ్), సుకన్య సమృద్ధి యోజన (ఎస్ఎస్వై)తో సహా చిన్న పొదుపు ఖాతాలకు సంబంధించిన పలు కొత్త నిబంధనలు అక్టోబర్ 1 నుంచి అమల్లోకి రానున్నాయి. ఇవి మీ పొదుపును ప్రభావితం చేసే అవకాశం ఉంది.

### ఐసీఐసీఐ బ్యాంక్ డెబిట్ కార్డ్ రూల్స్

ఐసీఐసీఐ బ్యాంక్ తమ ఖాతాదారుల కోసం రెండు కొత్త డెబిట్ కార్డ్ బెనిఫిట్స్ను ప్రవేశపెట్టింది. దీని ప్రకారం, అక్టోబర్ 1 నుంచి ఒక త్రైమాసికంలో రూ.10,000 కనుక ఖర్చు చేస్తే, తరువాతి మూడు నెలల్లో 2కాంప్లిమెంటర్ ఎయిర్పోర్ట్ లాంజ్ యాక్సెస్ను పొందవచ్చు. ఉదాహరణకు మీరు జులై-సెప్టెంబర్ త్రైమాసికంలో మీ ఐసీఐసీఐ డెబిట్ కార్డ్ ఉపయోగించి రూ.10,000 ఖర్చు చేశారని అనుకుందాం. అప్పుడు అక్టోబర్ %-% డిసెంబర్ త్రైమాసికంలో మీరు 2 సార్లు ఉచితంగా ఎయిర్పోర్ట్ లాంజ్ యాక్సెస్ పొందవచ్చు.

### హెచ్డీఎఫ్సీ బ్యాంక్ క్రెడిట్ కార్డ్ రూల్స్

హెచ్డీఎఫ్సీ బ్యాంక్ - క్రెడిట్ కార్డ్ రివార్డ్ పాయింట్లకు సంబంధించి కొత్త నిబంధనలను తీసుకువచ్చింది. దీని ప్రకారం, ఇకపై హెచ్డీఎఫ్సీ బ్యాంక్ కస్టమర్లు ప్రతి క్యాలెండర్ త్రైమాసికంలో ఒక్కసారి మాత్రమే యాపిల్ ప్రొడక్టుల కోసం రివార్డ్ పాయింట్లను రిడీమ్ చేసుకోగలుగుతారు. దీనితో పాటు తనిష్క్ వోచర్ల రిడీమ్పై కూడా క్యాప్ పెట్టింది. అంటే ఇకపై ప్రతి త్రైమాసికంలో 50,000 రివార్డ్ పాయింట్లను మాత్రమే తనిష్క్ వోచర్ల కింద రిడీమ్ చేసుకోవడానికి వీలవుతుంది.

### టీడీఎస్

కేంద్ర ప్రభుత్వం పన్ను నిబంధనల్లో పలు మార్పులు చేసింది. ఈ ప్రభావం నేరుగా స్థిరాస్తి విక్రయాలపై పడనుంది. అక్టోబర్ 1 నుంచి రూ.50 లక్షల కంటే ఎక్కువ విలువైన ఆస్తిని విక్రయిస్తే, పేమెంట్పై 1 శాతం టీడీఎస్ చెల్లించాల్సి ఉంటుంది.

### పంజాబ్ నేషనల్ బ్యాంక్ సర్వీస్ ఛార్జీలు

పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్బీ) సేవింగ్స్ ఖాతాల సర్వీస్ ఛార్జీల్లో పలు మార్పులు చేసింది. పొదుపు ఖాతాలో కనీస మొత్తం మెయింటైన్ చేయడం, డిమాండ్ డ్రాఫ్ట్ల జారీ, డూప్లికేటింగ్ డాక్యుమెంట్స్, లాకర్ రెంటల్కు సంబంధించిన ఫీజుల్లో పలు మార్పులు చేసింది.

### ఎన్ఎస్ఈ, బీఎస్ఈ ట్రాన్సాక్షన్ ఫీజులు

నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్, బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజ్లు అక్టోబర్ 1 నుంచి ట్రాన్సాక్షన్ ఛార్జీల్లో పలు సవరణలు అమల్లోకి వస్తాయని ప్రకటించాయి. ముఖ్యంగా ఎన్ఎస్ఈ%- క్యాష్, డెరివేటివ్స్ సెగ్మెంట్స్ రెండింటిపై ఛార్జీలు వసూలు చేయనున్నట్లు ప్రకటించింది. ఇక బీఎస్ఈ తన ఈక్విటీ డెరివేటివ్స్ సెగ్మెంట్లోని సెన్సెక్స్, బ్యాంకెక్స్ ఆప్షన్స్ కాంట్రాక్ట్లలో ప్రత్యేకంగా మార్పులు చేసింది.

### రిటైల్, MSME లోన్స్

బ్యాంకులు, అలాగే రుణదాతలు అక్టోబర్ 1 నుంచి కచ్చితంగా సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ఇచ్చే రుణాలపై, రిటైల్ లోన్స్పై 'కేఎఫ్ఎస్' ఇవ్వాలని ఆర్బీఐ స్పష్టం చేసింది. అంటే తాము ఇచ్చే రుణాలపై వసూలు చేసే వడ్డీ, రుణ ఒప్పంద నిబంధనల గురించిన పూర్తి వివరాలతో కీలక వాస్తవాల ప్రకటన (KFS)ను రుణగ్రహీతలకు అందించాలని ఆర్బీఐ సర్క్యులర్ జారీ చేసింది.

## జనరల్ ర్యాంకింగ్ లిస్ట్ తో డీఎస్సీ ఫలితాలు విడుదల




**మొదటి పేజీ తరువాయి**

డీఎస్సీ ఫలితాల కోసం అధికారిక వెబ్సైట్ https://schooledu.telangana.gov.in/ISMS/ లేదా https://tgdsc.aptonline.in/tgdsc/ లో చేక్ చేసుకోండి. అయితే కేవలం మార్కులు, ర్యాంక్ మాత్రమే ఉంటాయి. జిల్లాల వారీగా తరువాత మెరిట్ కమ్ రోస్టర్ ప్రకారం సెలెక్టెడ్ లిస్టును జిల్లాల వారీగా డిఇఓ లకు ఇస్తారని అధికారులు తెలిపారు. సర్టిఫికెట్ల పరిశీలన అనంతరం సాధారణ ర్యాంకింగ్ జాబితా ఆధారంగా, రిజర్వేషన్ ప్రకారం 1:3 నిష్పత్తిలో జిల్లాల వారీగా అభ్యర్థుల మెరిట్ జాబితాను ప్రకటించే అవకాశం ఉంది. కాగా ప్రభుత్వం ఈ ఏడాది మార్చి 1న 11,062 టీచర్ పోస్టుల భర్తీకి డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసింది. జులై 18 నుంచి ఆగస్ట్ 5వ తేదీ వరకు డీఎస్సీ పరీక్షలు నిర్వహించింది. 2.45 లక్షల మంది అభ్యర్థులు ఈ సారి %ణుజ% పరీక్షలు రాశారు. పరీక్షలు ముగిసిన తర్వాత 56 రోజుల వ్యవధిలోనే ఫలితాలను వెల్లడించి సరికొత్త రికార్డు నెలకొల్పింది తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం తొలిసారిగా కంప్యూటర్ ఆధారిత విధానంలో డీఎస్సీ పరీక్షలను నిర్వహించింది. డీఎస్సీ పరీక్షలకు మొత్తం 2,45,263 మంది అభ్యర్థులు హాజరు కాగా ఆగస్టు 13న రాష్ట్ర విద్యాశాఖ ప్రిలిమినరీ కీని విడుదల చేసింది. ప్రిలిమినరీ కీపై ఆగస్టు 20 వరకు అభ్యంతరాలు స్వీకరించగా సెప్టెంబర్ 6న ఫైనల్ కీని విడుదల చేసింది.

### మొత్తం పోస్టులు ఇలా

2,629 స్కూల్ అసిస్టెంట్ పోస్టులు, 727 భాషా పండితులు, 182 పీఈటీలు, 6,508 ఎస్జీటీలు, స్పెషల్ ఎడ్యుకేషన్ 220 స్కూల్ అసిస్టెంట్లు, 796 ఎస్జీటీ పోస్టులను అభ్యర్థుల మెరిట్, రిజర్వేషన్ ఆధారంగా భర్తీ చేయనున్నారు.

## విద్యాసంస్థలకు 13 రోజుల పాటు దసరా సెలవులు

**మొదటి పేజీ తరువాయి**

ఎంజాయ్ చేస్తుంటారు. అందుకే దసరా సెలవులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తుంటారు. తెలంగాణలోని విద్యాసంస్థలకు ఈ దసరా పండగకు 13 రోజుల పాటు సెలవులు రానున్నాయి. అక్టోబర్ 2వ తేదీ నుంచి 14వ తేదీ వరకు ప్రభుత్వం సెలవు ప్రకటించింది. 15వ తేదీన పాఠశాలలు పునఃప్రారంభం కానున్నాయి. అక్టోబర్ 2వ తేదీ గాంధీ జయంతితో సెలవులు మొదలవుతాయి. ఆ తర్వాత నుంచి బతుకమ్మ, దసరా సెలవులు ఉంటాయంది విద్యాశాఖ. కొన్ని ప్రైవేట్ పాఠశాలలు అక్టోబర్ 1వ తేదీ నుంచి సెలవులు ఇస్తున్నట్టు ఇప్పటికే ప్రకటించాయి. మళ్లీ అక్టోబర్ 15న పునః ప్రారంభం ఉంటుందని విద్యార్థుల తల్లిదండ్రులకు సమాచారం కూడా అందించినట్లు తెలుస్తోంది. సెలవులు రాగానే ఊర్లకు వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు.




## మెట్రో "ప్రయాణికులకు" ఓ బ్యాడ్ న్యూస్.. ఓ గుడ్ న్యూస్

**మొదటి పేజీ తరువాయి**

సంస్థ ప్రకటించింది. ప్రస్తుతం మెట్రో అందిస్తున్న.. సూపర్ సేవర్-59, స్టూడెంట్ పాస్, సూపర్ సేవర్ ఆఫ్ పీక్ ఆఫర్లను పొడిగించింది. అలాగే స్మార్ట్ కార్డులపై ఆఫ్ పీక్ అవర్స్లో 10 శాతం రాయితీని పొడగిస్తూ మెట్రో నిర్ణయం తీసుకుంది. ఇదిలా ఉంటే ఆఫర్లను పొడగిస్తూ గుడ్ న్యూస్ చెప్పిన మెట్రో.. మరో బ్యాడ్ న్యూస్ను చెప్పింది. నాగోల్తో పాటు, మియాపూర్ స్టేషన్స్లో పార్కింగ్ ఫీజును వసూలు చేయనున్నట్లు ప్రకటించారు. అక్టోబర్ 6 తేదీ నుంచి ఈ ఫీజు వసూలు అమల్లోకి రానున్నాయి. అయితే ఈ పార్కింగ్ ఫీజులు కేవలం నామమాత్రంగానే ఉంటాయని అధికారులు చెబుతున్నారు. ప్రయాణికుల సౌలభ్యం, భద్రత కోసమే ఈ రుసుము వసూలు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు మెట్రో ఎండీ కేవీబీ రెడ్డి వివరణ ఇచ్చారు. అయితే పార్కింగ్ ఫీజును వసూలు చేసే క్రమంలో మెట్రో అధికారులు ప్రయాణికులకు పలు సౌకర్యాలను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఇందులో భాగంగానే ప్రయాణికుల కోసం బయో టాయిలెట్లు, సాయంత్రం వేళల్లో తగిన వెలుతురు కోసం లైట్ల ఏర్పాట్లు చేయనున్నారు. అలాగే.. 24/7 భద్రత, సీసీటీవీలు ఏర్పాటు, లావాదేవీల సౌలభ్యం కోసం యాప్, ఫీజుల చెల్లింపుల కోసం క్యూఆర్ కోడ్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఇక ప్రయాణికుల కోసం తాగునీటి సౌకర్యం, మహిళలు, సీనియర్ సిటిజన్లు, దివ్యాంగుల కోసం ప్రత్యేక పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేశారు. వీటితో పాఉట.. సమీప ఆసుపత్రి, పోలీస్ స్టేషన్, అగ్నిమాపక స్టేషన్ వంటి అత్యవసర సంప్రదింపు వివరాలను ప్రదర్శించనున్నారు.

## తిరుమల లడ్డూ వివాదంపై సుప్రీంకోర్టు కీలక ప్రశ్నలు

**మొదటి పేజీ తరువాయి**

ప్రశ్నించింది. కనీసం దేవుడినైనా రాజకీయాల నుంచి దూరంగా పెట్టండి. నెయ్యి కల్తీ జరిగినట్లు సాక్ష్యం చూపించాలని ఆదేశించింది. లడ్డూ కల్తీ జరిగిందని తేల్చడం కోసం శాంపిల్ ల్యాబ్కు పంపారా? ఇతర సప్లయర్ల నుంచి శాంపిల్స్ ఎందుకు తీసుకోలేదో చెప్పాలని అడిగింది. ఇక, లడ్డూలను ముందుగానే ఎందుకు పరీక్షలకు పంపలేదు. మైసూర్, ఘజియాబాద్ ల్యాబ్ల నుంచి ఎందుకు సెకండ్ ఒపీనియర్ తీసుకోలేదని ప్రశ్నించింది సుప్రీంకోర్టు. మరోవైపు పిటిషనర్ల తరఫు న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ వెంకటేశ్వర స్వామి భక్తులకు ఇవి ఆందోళన కలిగించే అంశాలు. ప్రజల మధ్య ప్రసాదంలోని పదార్థాలు కలుషితమయ్యాయని ప్రకటన చేశారు. ఆరోపణల అనంతరం టీటీడీ అధికారి స్వయంగా కల్తీ నెయ్యి వాడలేదని చెప్పారు. సీఎం చేసిన ప్రకటన వివాదాస్పదమైంది. దేవుడి ప్రసాదం ప్రశ్నార్థకంగా ఉంటే దానిని పరిశీలించాలని సుప్రీంకోర్టుకు విజ్ఞప్తి చేశారు. స్వచ్ఛమైన అనుమతించదగిన పదార్థాలు మాత్రమే ఆలయంలోకి ప్రవేశించగలవని నిర్ధారించడానికి ఒక ప్రక్రియ ఉంది. ముఖ్యమంత్రి ఆ ప్రకటనను కొట్టిపారేశారని కల్తీ నెయ్యి 100 శాతం వాడలేదని టీటీడీ అధికారి చెబుతున్నారని పేర్కొన్నారు. శాంప్లింగ్ జరిగిందా? తిరస్కరించబడిన నమూనాల నుండి నమూనా తీసుకోబడిందా? ఏ సరఫరాదారు ఆందోళన చెందారు? తప్పుడు నివేదికకు అవకాశం ఉందా? అన్న అంశాలపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో విచారణ జరపాలని కోరారు. ఇక, ప్రసాద కల్తీ పై రాజకీయ జోక్యాన్ని అనుమతించాలా? బహిరంగ ప్రకటన ఏ ప్రాతిపదికన చేశారనే దానిపై మేం ఆందోళన చెందుతున్నామని సుబ్రమణ్యస్వామి తరపున లాయర్ వాదించారు. మరోవైపు తుషార్ మెహతా వాదనలు వినిపిస్తూ. ఇది విశ్వాసానికి సంబంధించిన విషయం కలుషిత నెయ్యి ఉపయోగించినట్లయితే, అది ఆమోదయోగ్యం కాదు. బాధ్యులెవరో దర్యాప్తు జరగాలి.. వాస్తవాలు తెలియాలంటే విచారణ జరగాలని కోరారు. అయితే, ఈ విషయంలో ప్రజల ముందుకు వెళ్లాల్సిన అవసరం ఏంటి అని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. ఇక్కడ ఏం కనిపించడం లేదన్న కోర్టు వాల్యూలో మార్పులకు కారణాలుగా ల్యాబ్ లు కొన్ని అంశాలు ఉన్నాయి. కేంద్రం విచారణలో జోక్యం చేసుకుంటుందా? సీట్ సరిపోతుందా? అని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. ఇరువైపులా వాదనలు రికార్డు చేసిన సుప్రీంకోర్టు. ప్రపంచంలో ఉన్న భక్తులందరి మనోభావాలను పరిగణలోకి తీసుకోవాల్సి ఉంటుంది అని వ్యాఖ్యానించింది. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం వేసిన సిట్ ఈ విచారణకు సరిపోతుందా? లేదా స్వతంత్ర దర్యాప్తు ఏదైనా అవసరమా? అనే అంశాలపై కేంద్ర ప్రభుత్వ సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాను అడిగింది సుప్రీంకోర్టు. ఇక, తిరుమల లడ్డూ వివాదంపై విచారణ వచ్చే గురువారానికి వాయిదా పడింది. తదుపరి విచారణను అక్టోబర్ 3వ తేదీరికి వాయిదా వేసింది సుప్రీంకోర్టు ధర్మాసనం.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# భద్రతా మండలిలో శాశ్వత భారత్.. ఇక లాంఛనమే

ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం కావాలని భారత్ ఎప్పటి నుంచో కోరుతోంది. ఈమేరకు అనేక ప్రయత్నాలు చేస్తోంది. ఈ ప్రయత్నాలు ఫలిస్తున్నట్లే కనిపిస్తోంది. ప్రపంచంలోని అగ్ర దేశాలతో భారత్ జరుపుతున్న సంప్రదింపులు.. గడిచిన పదేళ్లలో భారత్ సాధించిన ఆర్థిక ప్రగతి చూసి.. అనేక దేశాలు భద్రతా మండలిలో భారత్‌కు శాశ్వత సభ్యత్వం ఇవ్వాలని కోరుతున్నాయి. ఇటీవలే అమెరికా కూడా భారత్‌కు శాశ్వత సభ్యత్వానికి మద్దతు తెలిపింది. తర్వాత ఫ్రాన్స్, తాజాగా యూకే కూడా భారత్ శాశ్వత సభ్యత్వానికి మద్దతు ప్రకటించాయి. న్యూయార్క్‌లో జరిగిన ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ 79వ సాధారణ చర్చను ఉద్దేశించి మాట్లాడిన బ్రిటన్ ప్రధాని కైర్ స్టార్మర్ యూఎన్‌సీసీ మరింత ప్రాతినిధ్య సంస్థగా మారాలన్నారు. ఇందులో భాగంగానే యూకే పలు దేశాలకు శాశ్వత సభ్యత్వం ఇవ్వాలని కోరుతోందని తెలిపారు. భారత్, బ్రెజిల్, జపాన్, జర్మనీ భద్రతా మండలిలో శాశ్వత సభ్య దేశాలుగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపింది. ఆఫ్రికన్ దేశాల ప్రాతినిధ్యం కూడా చూడాలని అనుకుంటున్నట్లు చెప్పారు. ఈ క్రమంలోనే భారత్ శాశ్వత సభ్యత్వానికి మద్దతు ఇస్తామని ప్రకటించారుఇక అంతకు ముంద ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో భారత్‌కు శాశ్వత సభ్యత్వం గురించి ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుయెల్ మాక్రన్ కూడా మాట్లాడారు. ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీలో మాట్లాడుతూ భద్రతా మండలిలో భారత్ శాశ్వత సభ్యదేశంగా ఉండేందుకు తాము మద్దతు ఇస్తామని తెలిపారు. భద్రతా మండలిని విస్తరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఇందుకు ఫ్రాన్స్ అనుకూలంగా ఉందని తెలిపారు. ఆఫ్రికాలోని రెండు దేశాలతోపాటు జపాన్, జర్మనీ, ఇండియా, బ్రెజిల్‌కు భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం కల్పించాల్సిన ఆవశ్యకతను నొక్కి చెప్పారు.ఇక గతవారం ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో భారత్‌కు శాశ్వత సభ్యత్వానికి అమెరికా కూడా మద్దతు ప్రకటించింది. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఈమేరకు భారత ప్రధాని నరేంద్రమోదీకి స్వయంగా హామీ ఇచ్చారు. మూడు రోజుల పర్యటనకు అమెరికా వెళ్లిన మోదీ.. బైడెన్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా స్పష్టమైన హామీ ఇచ్చారు.ఇదిలా ఉంటే.. భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం ఉన్న మూడు కీలక దేశాలు అమెరికా, యూకే, ఫ్రాన్స్.. భారత్‌కు శాశ్వత సభ్యత్వం విషయంలో మద్దతు ఇవ్వడం శుభ పరిణామంగా చెప్పవచ్చు.ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం కోసం భారత్ చేస్తున్న ప్రయత్నాలకు ప్రపంచవ్యాప్తంగా మద్దతు పెరుగుతోంది.భద్రతా మండలి ఐక్యరాజ్య సమితికి అనుబంధంగా ఏర్పడి దాదాపు 75 ఏళ్లు అవుతోంది.ప్రస్తుతం అమెరికా, రష్యా, చైనా, బ్రిటన్, ఫ్రాన్స్ మాత్రమే శాశ్వత సభ్యదేశాలుగా ఉన్నారు. మిగతా దేశాలు తాత్కాలిక సభ్యులుగా రొటేషన్ వద్ధతిలో మారుతుంటాయి.భారత్ అనేక సంవత్సరాలుగా శాశ్వత సభ్యత్వం కోసం పోరాడుతుండగా, ఐదు శాశ్వత దేశాల్లో నాలుగు దేశాలు మాత్రం భారత్‌కు మద్దతు ఇస్తున్నాయి. గతంలో ఫ్రాన్స్ ఒక్కటే మద్దతు ఇచ్చింది. అమెరికా, బ్రిటన్, చైనా వ్యతిరేకించాయి. ప్రస్తుతం భద్రతామండలిలో ఐదు శాశ్వత సభ్యదేశాలు, పది తాత్కాలిక సభ్య దేశాలు ఉన్నాయి. ఇవి రెండేళ్లకోసం ఎన్నుకోబడతాయి. శాశ్వత సభ్య దేశాలుగా రష్యా, అమెరికా, ఫ్రాన్స్, యూకే, చైనా ఉన్నాయి. ఐదు దేశాల్లో నాలుగు దేశాలు భారత్‌కు మద్దతుగా నిలిచాయి. ఇక శాశ్వత సభ్య దేశాలకు ఏదైనా ముఖ్యమైన తీర్మానాన్ని వీటో చేసే అధికారం ఉంది.ఐరాస భద్రతా మండలిలో ఇండియాకు శాశ్వత సభ్యత్వం కోసం చాలా సంవత్సరాలుగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. కానీ ఆ ప్రతిపాదన వచ్చిన ప్రతీసారి చైనా వీటో చేస్తుంది. దీంతో ఇండియాకు శాశ్వత సభ్యత్వం లభించడం లేదు. అయితే ఈ సంవత్సరం శాశ్వత సభ్యులుగా ఉన్న 5 దేశాలలో మూడు దేశాలు.. అమెరికా, ఫ్రాన్స్, యుకె ఇండియాకు శాశ్వత సభ్యత్వం కోసం మద్దుతు తెలిపాయి. యుకె ప్రధాని కంటే ముందు అమెరికా, ఫ్రాన్స్ దేశాల ప్రెసిడెంట్లు జో బైడెన్, ఎమానుయెల్ మాక్రాన్ కూడా ఇండియాకు శాశ్వత సభ్యత్వం ఇవ్వాలని అన్నారు. యుకె ప్రధాని కంటే ఒక్కరోజు ముందు ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమానెయెల్ మాక్రాన్ ఐరాస భద్రతా మండలిలో భారత్ కు సభ్యత్వం కల్పించాలని గట్టిగా వాదించారు. ఆయన బుధవారం సమావేశాల్లో మాట్లాడుతూ.. "భద్రతా మండలిలో అడ్డంకులు ఉన్నంత కాలం మనం ముందుకు సాగలేం. ఐకరాజ్య సమితిని సమర్థవంతంగా చేయాలంటే ముందు భద్రతా మండలి మరిన్ని దేశాలకు ప్రాతినిధ్యం కల్పించాలి. ఫ్రాన్స్ ఇదే చెబుతోంది. జర్మనీ, జపాన్, ఇండియా, బ్రెజిల్ దేశాలు, ఆఫ్రికా ఖండం నుంచి రెండు దేశాలకు భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం కల్పించాలి." అని మాక్రాన్ అన్నారు.అంతకుముందు భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అమెరికాలో క్వాడ్ దేశాల సమావేశాలకు వెళ్లినప్పుడు ప్రెసిడెంట్ జో బైడెన్ కూడా ఇదే మాట అన్నారు. ప్రపంచవ్యాప్తంగా సమస్యలు వస్తే.. వాటిని పరిష్కరించేందుకు ఇండియా ఎప్పుడూ ముందు ఉంటుంది. కరోనా సమయంలో ఇతర దేశాలకు భారత్ అందించిన సాయాన్ని ఆయన గుర్తుచేస్తూ.. భారతదేశానికి ఐరాస భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం కల్పించే అవసరం ఉందన్నారు. భారత్‌కు ఎల్లప్పుడూ అమెరికా అండగా ఉంటుందని తెలిపారు.

# ప్రజావాణి దరఖాస్తులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

**♦ జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులకు ఆదేశాలు**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, సెప్టెంబర్ 30 (తీన్మార్ న్యూస్): సోమవారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలు లో అన్ని శాఖల జిల్లా అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి సమస్యల దరఖాస్తులు స్వీకరించి తగు చర్యలు నిమిత్తం సంబంధిత అధికారులకు ఎండార్స్మెంట్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులకు ఎండార్స్మెంట్ చేసిన, దరఖాస్తులు పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు తమ సమస్యలను నేరుగా చెప్పుకునే వేదికగా ప్రజావాణి కార్యక్రమం ఉపయోగపడుతుందని, ప్రతి ఒక్క దరఖాస్తుపై త్వరితగతిన స్పందించి పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలోని ప్రజలకు ఈ కార్యక్రమం ద్వారా సేవలు మరింత మెరుగ్గా అందించేందుకు అధికారులు కృషి చేయాలని సూచించారు. ప్రజలు సమస్యలను పరిష్కరించేందుకు ప్రతి సోమవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. మొత్తం 57 ఫిర్యాదులు వచ్చాయని ఆయన తెలిపారు. ప్రతిశాఖలో ప్రజావాణి దరఖాస్తులు తక్షణ పరిష్కారానికి నోడల్ అధికారిని నియమించి జాప్యం లేకుండా ఫిర్యాదులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. రానున్న ప్రజావాణిలో దరఖాస్తులు పరిష్కార నివేదికలతో హాజరు కావాలని అధికారులను ఆదేశించారు.

**ప్రజావాణిలో సమస్య పరిష్కారం కోరుతూ ప్రజలు అందచేసిన దరఖాస్తులు కొన్ని**

మహాముత్తారం గ్రామానికి చెందిన రామటెంకి శివరామక్రిష్ణ 19 మంది రైతులు పోలారం గ్రామ రెవెన్యూ శివారులో దాదాపు 50 ఎకరాల వ్యవసాయ భూములు కలవని, ఇట్టి భూములను గత 40 సంవత్సరాల నుండి సాగు చేసుకుంటూ జీవనం గడుపుచున్నామని, ఇట్టి భూములకు పట్టాదారు పాసుబుక్కులు కూడా కలిగి ఉన్నామని, ఇట్టి భూములలో మేము పామాయిల్ పంట సాగుచేసేందుకు నీటి వసతి లేనందున బోరు బావులు అవసరమున్నట్లు తెలుపుతూ ఆ భూములలో బోరు వేసుకోవాలనుకుంటే అటవీశాఖ అధికారులు బోర్లు వేసుకోకుండా ఆటంకం కలిగిస్తున్నారని, అట్టి వ్యవసాయ భూములలో బోరు బావులు వేసుకొనుటకు అటవీశాఖ ద్వారా అనుమతులు ఇప్పించాలని చేసిన దరఖాస్తును పరిశీలించిన జిల్లా కలెక్టర్ కాటారం సబ్ కలెక్టర్ కు ఫోన్ ద్వారా తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

భూపాలపల్లి మండలం గుర్రంపేట గ్రామానికి చెందిన బోడిగా సైదయ్య 2023 సంవత్సరంలో తన తండ్రి మరణించారని సర్వే నంబర్ 280/73 లో ఉన్న వారసత్వ భూమిని తన పేరు మీద ఎక్కించాలని చేసిన దరఖాస్తును తగు చర్యల నిమిత్తం కలెక్టరేట్ ఈ సెక్షన్ పర్యవేక్షకులకు ఎండార్స్ చేశారు.

**గణపురం మండలం**

జంగుపల్లి గ్రామానికి చెందిన మంత్రి భాస్కర్ 2020–21 సంవత్సరంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా తనకు రుణము మంజూరైనట్లు తెలిపారని ఇప్పటివరకు రుణం మంజూరు కాలేదని పలుమార్లు ఎస్సీ కార్పొరేషన్, బ్యాంక్ అధికారులకు దరఖాస్తు పెట్టుకున్నానని అయినప్పటికీ స్పందన లేదని రుణము మంజూరు చేపించాలని చేసిన దరఖాస్తును తగు చర్యలు నిమిత్తం ఎస్సీ కార్పొరేషన్ ఈడీకి ఎండార్స్ చేశారు.

మల్హర్ మండలం, తాడిచర్ల గ్రామానికి చెందిన అనుముల కొమరక్క ఏ ఎం ఆర్ కంపెనీ బాంబులు బ్లాస్టింగ్ చేయడం వల్ల తన ఇల్లు పూర్తిగా దెబ్బతిన్నదని కావున తనకు దెబ్బతిన్న ఇంటికి 5 లక్షలు పరిహారం అందించాలని చేసిన దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ తగు చర్యలు కొరకు కెటిపిపి సీఈ కి ఎండార్స్మెంట్ చేశారు.

కాంతాల శ్రీనివాసరెడ్డి రెడ్డి అనే గుత్తేదారు ఎన్ హెచ్ ఎం నిధుల క్రింద ఆరోగ్య ఉప కేంద్రాలు నిర్మించానని, గత సంవత్సరం నుండి ఇప్పటి వరకు నిధులు మంజూరు కాలేదని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని నిధులు మంజూరు చేపించాలని చేసిన దరఖాస్తు పరిశీలించి న కలెక్టర్ తగు చర్యలు నిమిత్తం జిల్లా వైద్యాధికారి కి ఎండార్స్మెంట్ చేశారు.2023–24 సంవత్సర కాలంలో విద్యా వాలెంటీర్లుగా విధులు నిర్వహించామని, గత సంవత్సరం వేతనం మంజూరు కాలేదని, అట్టి వేతనాలను మంజూరు చేపించాలని చేసిన దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ తగు చర్యలు నిమిత్తం డీఈఓ కు ఎండార్స్మెంట్ చేశారు.

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరంలోని వర్కింగ్ జర్నలిస్టులకు రెవెన్యూశాఖ పట్టాలు ఇచ్చిన ఇంటి స్థలాలకు హద్దులు చూపించాలని కాళేశ్వరం జర్నలిస్టులు సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో కలెక్టర్ రాహుల్ శర్మ కు వినతిపత్రం అందజేశారు. కాళేశ్వరం శివారులోని 119/1లో 12 మంది వర్కింగ్ జర్నలిస్టులకు ఒక్కొక్కరికీ 121 గజాల ఇంటి స్థలాన్ని పట్టాలు అందజేసినట్లు తెలిపారు. ఆ ఇంటి స్థలంలో అటవీశాఖ అధికారులు రిజర్వ్ ఫారె స్టుకు చెందిన భూమి అని అడ్డుకుంటున్నారని తెలిపారు. రెవెన్యూ,అటవీశాఖలు సంయుక్తంగా సర్వే చేసి తమకు పట్టాలు ఇచ్చిన భూమికి హద్దులు చూపించాలని ప్రెస్ క్లబ్ సభ్యులు ఏల్పుల వెంకటేష్, షేక్ దీనమహ్మద్ వినతిపత్రం అందజేసి కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో ఆర్టిఐ చట్టం-2005 అవగాహన సదస్సు

**– సమాచార హక్కు చట్టం కమిషనర్లను నియమించాలి**

**– చట్టాన్ని నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వ అధికారులపై చర్యలు తీసుకోవాలి**



నారాయణపేట జిల్లా, సెప్టెంబర్ 30 (తీన్మార్ న్యూస్): నారాయణపేట జిల్లా కేంద్రంలో సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎలిగేండ్ల వెంకటేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో శీల గార్డెన్ ఫంక్షన్ హాల్లో జరిగిన సమాచార హక్కు చట్టం – 2005 అవగాహన సదస్సు కార్యక్రమ సమావేశానికి సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం సెక్షన్ 3 ప్రకారం దేశ పౌరులందరూ సమాచారం పొందే హక్కు కలదు, సెక్షన్ 6(1) ప్రకారం సమాచారం కొరకు దరఖాస్తు దారులు వివిధ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోగా, 30 రోజులు ఇవ్వవలసిన సమాచారాన్ని కొన్ని నెలలు గడిచిన ఎలాంటి సమాచారం ఇవ్వక పోతే, సెక్షన్ 19(1) ప్రకారం మొదటి అప్పీల్ కూడా సమాచారం ఇవ్వట్లేదనీ, అలాగే సెక్షన్ 19(3) ప్రకారం రెండవ అప్పీల్ చేస్తే స్టేట్ కమిషన్ ఆఫీస్ లో కమిషనర్లు లేక వేల దరఖాస్తులు పరిష్కారం కావడం లేదన్నారు, ప్రభుత్వం వెంటనే కమిషనర్లను నియమించాలని, సమాచార హక్కు చట్టాన్ని నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి రిషి కుమార్ ముదిరాజ్, ఆర్టీఐ పీసీ జాతీయ ఉపాధ్యక్షులు ఏటి ఆంజనేయులు, జాతీయ ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సూర స్రవంతి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేష్, ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, నారాయణపేట జిల్లా ఇంచార్జీ ఎడ్ల కుర్మయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు పంతిగి చిన్నయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, నారాయణపేట అసెంబ్లీ అధ్యక్షుడు గణేష్, మక్తల్ అసెంబ్లీ అధ్యక్షుడు గోపాల్, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి మోహన్ గౌడ్, అసెంబ్లీ కమిటీ సభ్యులు సంద కృష్ణ, వెంకటన్న, మురళి, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటి జ్వరం సర్వే అందరూ సద్వినియోగం చేసుకోవాలి

**– సీజనల్ వ్యాధుల నిర్మూలనే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యం**

**– అన్ని మురికివాడలలో వైద్య శిబిరాలు ఏర్పాటు : ఎమ్మెల్యే నాయిని**



హనుమకొండ జిల్లా, సెప్టెంబర్ 30 (తీన్మార్ న్యూస్): హనుమకొండ పట్టణంలోని 52వ డివిజన్ రామ్ నగర్,బంజారా కాలనీలో హనుమకొండ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వాహితున్న ప్రభుత్వ ఉచిత వైద్య శిబిరాన్ని సందర్శించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తూ, వ్యాధిబారిన పడకుండా చూడటమే ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో ఉన్న 8అర్బన్ పీహెచ్సీ లలో మొత్తం 178 వైద్య శిబిరాలు జరుపుతున్నామని ఎమ్మెల్యే గుర్తు చేశారు. వార్డులలో వైద్య శిబిరం నిర్వహిస్తున్న క్రమంలో అసంఖ్యాక దోమల వలన డెంగ్యూ బారినపడిన 69మందిని ప్రత్యేక చికిత్స అందించడం జరిగిందన్నారు. ప్రజల ఆరోగ్యమే ముఖ్యమని ప్రభుత్వం ఈ క్యాంప్ లను నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చాడ స్వాతి శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షులు తడుక సుమన్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ డివిజన్ నాయకులు లావూద్య బాలు నాయక్, సుగుణకర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, మోహన్ నాయక్, బాను నాయక్, తిరుపతి నాయక్, రమేష్ నాయక్ మరియు వైద్య అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**



ములుగు జిల్లా, సెప్టెంబర్ 30 (తీన్మార్ న్యూస్): ప్రజావాణి దరఖాస్తులను ఆలస్యం చేయకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు లతో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దరఖాస్తులను పెండింగ్ లో ఉంచొద్దన్నారు. ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు. ప్రజావాణిలో మొత్తం.51 వినతులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో డి ఎం అండ్ హెచ్ ఓ అప్పయ్య, డిసిఓ సర్దార్ సింగ్, ఎస్సీ కార్పొరేషన్ ఈ డి తుల రవి, డి ఈ ఓ పాణిని, సి పి ఓ ప్రకాష్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎంబిబిఎస్ లో సీటు సాధించిన మైథిలి



ఆత్మకూరు, సెప్టెంబర్ 30 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం బాలకిష్టాపూర్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన అనిత చిన్న చిన్న కుమార్తె మైథిలి నీటి ఫలితాలలో వైద్య విద్య 484 మార్కులతో జగిత్యాల జిల్లా గవర్నమెంట్ ఎంబీబీఎస్ మెడికల్ కాలేజీలో సీటు సాధించింది. ఈ సందర్భంగా పలువురు ఆ విద్యార్థిని అభినందనలు తెలియజేశారు.

# మొబైల్ పోగొట్టుకున్న బాధితులకు ఎస్సై రవీందర్ అందజేత




నేరేడుచర్ల, సెప్టెంబర్ 30 (తీన్మార్ న్యూస్): నేరేడుచర్ల పోలీస్ స్టేషన్లో మొబైల్లో పోగొట్టుకోబడిన నలుగురు పోతురాజు నాగమణి భర్త సాంబయ్య నేరేడుచర్ల గొర్రె గొర్ల గంగయ్య తండ్రి మల్లయ్య సజ్జాపురం ఆర్లపూడి వీరభద్రయ్య తండ్రి లక్ష్మయ్య బత్తల పాలెం బొంతు పద్మ భర్త చంద్రారెడ్డి మొబైల్ ను సీఈఐ ట్రాకింగ్ సిస్టం ద్వారా ట్రేస్ అవుట్ చేసి వారి యొక్క మొబైల్ ను వారికి అందజేశారు.

# నూతన రిజిస్టార్ గా బాధ్యతలు స్వీకరించిన పనిందర్



హన్మకొండ జిల్లా, సెప్టెంబర్ 30 (తీన్మార్ న్యూస్): ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖ జిల్లా రిజిస్టర్ గా దాసరి ఫణిందర్ బాధ్యతలు స్వీకరించారు. సోమవారం వరంగల్ రిజిస్టర్ గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయనను హనుమకొండ సబ్ రిజిస్టర్లు మర్యాదపూర్వకంగా కలిశారు. గతంలో ఆయన ఖమ్మం జిల్లా లో పనిచేస్తూ వరంగల్ లోని ఆడిట్ విభాగం జిల్లా రిజిస్టర్ గా బాధ్యతలు నిర్వహించారు. వరంగల్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సబ్ రిజిస్టర్ గా పనిచేస్తున్న వారంతా గతంలో ఖమ్మంలో సబ్ రిజిస్టర్ గా విధులు నిర్వహించిన వారి కావడం తో పని విధానంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకపోవచ్చునని సబ్ రిజిస్టర్లలో అభిప్రాయం వ్యక్తం అవుతుంది.

# రామచంద్రాపురం భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ

**- జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ సి. హెచ్. మహేందర్ జి**



ములుగు, సెప్టెంబర్ 30 (తీన్మార్ న్యూస్): సోమవారం అదనపు కలెక్టర్ రెవిన్యూ సి. హెచ్. మహేందర్ జి తన ఛాంబర్లో ములుగు తహసిల్దార్ విజయ భాస్కర్ తో కలిసి రామచంద్రాపురం గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రామచంద్రాపురం గ్రామానికి చెందిన భూ సమస్యల గుర్తింపు విషయంలో గతంలో దరఖాస్తులు స్వీకరించడం జరిగినదని, దాదాపు 500 పైబడిన దరఖాస్తులు కంప్యూటరీకరణ కూడా జరిగినదని తెలిపరిచినారు. ప్రస్తుతం గతములో దరఖాస్తులు చేయని రైతుల యొక్క భూసమస్యలను గుర్థించుటకు మరియు వారి నుండి మాత్రమే దరఖాస్తులను స్వీకరించుటకు గాను ప్రత్యేక బృందాలు రామచంద్రాపురం రెవెన్యూ గ్రామ పరిధిలో గల గ్రామ పంచాయతీల్లో గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద వుండి దరఖాస్తులను స్వీకరించాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ సి. హెచ్. మహేందర్ జి. తెలిపారు. ఇట్టి బృందాలు వారికి కేటాయించిన గ్రామ పంచాయతీల్లో 01-10-2024 నుండి 3.10.2024 వరకు పర్యటించి తదనంతరం చేపట్టాల్సిన చర్యలపై నివేదిక సిద్ధం చేస్తారని అన్నారు. అట్టి నివేదికల ఆధారంగా సమస్యలను దశల వారిగా పరిశరించి భూమి పై హక్కులను కల్పించుటకు చర్యలు తీసుకోబడునని అన్నారు. కొన్ని అంశాలపై ప్రభుత్వంకు నివేదిక పంపడం జరుగుతుందని తెలిపారు.

# బాలికల సంపూర్ణ అభివృద్ధికి అందరూ కృషి చేయాలి.

**మహేందర్ జి. అదనపు కలెక్టర్**



ములుగు జిల్లా, సెప్టెంబర్ 30 (తీన్మార్ న్యూస్): సోమవారం రోజున బాలసదనం ములుగు నందు డిస్ట్రిక్ట్ ఇన్స్పెక్షన్ కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి చైర్పర్సన్ గా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మహేందర్ జి హాజరయ్యారు. ఈ సందర్భంగా బాలసదినం ద్వారా బాలలకు అందుతున్నటువంటి సేవలు, బాలల యొక్కఆరోగ్య స్థితిగతులు, బాలల సౌకర్యాలు తదితర విషయాల పైన సమీక్షించడం జరిగింది. కమిటీ సభ్యులతో కలిసి బాలల ప్రొఫైల్సును, మెడికల్ రిపోర్ట్స్ లను, వ్యక్తిగత అభివృద్ధి జాబితాలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా మహేందర్ జి మాట్లాడుతూ జిల్లాలోని అనాథ బాలలు, వసతి సౌకర్యం అవసరం ఉన్నటువంటి బాలలు, విద్యకు దూరమవుతున్నటువంటి బాలికలను గుర్తించి ఈ బాలసదనంలో చేర్పించాలని తెలిపారు మరియు ఇలాంటి బాలలకు ప్రభుత్వం అనేక రకాలుగా సహాయ సౌకర్యాలను అందిస్తుందని, సిబ్బంది ఎలాంటి జాప్యం లేకుండా బాలికలు అందరికీ తగిన సమయంలో పౌష్టికాహారాన్ని అందించాలని, తగిన రక్షణ కల్పించాలని, ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కమిటీకి సెక్రటరీగా ఉన్న జిల్లా బాలల పరిరక్షణ అధికారి జె. ఓంకార్ మాట్లాడుతూ జిల్లాలోని రక్షణ ఆదరణ కావలసిన బాలికలను గుర్తించి వారికి బాలసదనం నందు ఆశ్రయము, విద్య, రక్షణ తదితర సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని, వీరందరిని బాలల సంక్షేమ సమితి ముందు హాజరు పరిచి వారి ఆదేశాల ప్రకారం తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్స్పెక్షన్ కమిటీ సభ్యులు నమ్రత- సైకియాట్రిస్ట్ జిల్లా ఆసుపత్రి, నాగరాజు- ప్రియనేస్తం చారిటబుల్ ట్రస్ట్, లూర్దు రాజు- కాఫెడ్ ఎన్జీవో వెంకటాపురం, సుమతి- బాలసదనం సూపరిండెంట్, కృష్ణవేణి- ప్రొటెక్షన్ ఆఫీసర్ మరియు బాలసదనంసిబ్బంది బాలికలు, పాల్గొన్నారు.



# ఆర్థిక సాయం "ఆపన్న హస్తం" కోసం ఎదురుచూపు



దేవరకద్ర, సెప్టెంబర్ 30 (తీన్మార్ న్యూస్): ప్యాంక్రియాస్ అనేది పొత్తికడుపులో కనిపించే ఒక అవయవం. ప్యాంక్రియాస్ లో రాళ్లు ఉండడంతో కడుపు నొప్పి బాధ పడుతూన్నదని ఈ చిన్నారి తల్లిదండ్రులు రవి మనిషా వాపోతున్నారు. వనపర్తి జిల్లా మదనాపురం మండలం తీర్మాలయాపల్లి గ్రామనికి చెందిన విలేకరి రవి తన చేతిలో చిల్లి గవ్వలేక కూతురి ఆరోగ్యం కోసం తపన పడుతున్న విలేకరి రవి దాతలు తరపున తోచిన సాయం చేసి 8 ఏళ్ల ఈ చిన్నారి నిండు నూరేళ్లు జీవించడానికి మీ వంతుగా తోచిన ఆర్థిక చేయండి అన్ని కోరుతున్నారు. దాతలు ముందుకొచ్చి ఈ చిరు సాయమే ఈ చిన్నారిని చిరంజీవిని చేస్తుందనే విషయం మరవొద్దని అంటున్నారు. అతని దగ్గర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రం వుండడంతో గీతిక దేవి తల్లిదండ్రులు ఇప్పటికే వాళ్ళ దగ్గరున్న డబ్బుతోపాటు, బంధుమిత్రులు సాయంగా చేసిన మొత్తం కలిపి చికిత్స కోసం ఖర్చు చేశారు. ఆపరేషన్ కోసం మరో రూ.3 లక్షలు ఖర్చు చేయాలంటే ఆర్థిక స్థోమత లేకపోవడంతో దాతల కోసం ఎదురు చూస్తున్నారు. జర్నలిజంపై ఆధారపడి బతుకుతున్న పరిస్థితులకు, యాజమాన్యాల నుండి జీతభత్యాలు లేకపోయినా,ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పని చేస్తూ,నిత్యం వార్తల సేకరణలో పడి, పోటీ ప్రపంచంలో అలుపెరుగని పని చేస్తూ, జర్నలిస్టులు తమ తమ ఆరోగ్యాలపై వెనుదిరిగి చూసుకోలేక అనారోగ్యం పరిస్థితిలో తన కూతురికి ఆర్థిక సాయం చేయాలని ఎదురుచూస్తున్నారు.

# మొక్కలు నాటిన మాజీ ఎంపీ ఏపీ జితేందర్ రెడ్డి

**ఖానాపూర్ లోని అనంతమ్మ స్మృతి వనంలో**



ఆత్మకూర్, సెప్టెంబర్ 30 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఆత్మకూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డు ఖానాపూర్ గ్రామానికి చెందిన ఆర్డీవో చంద్రకళ అమ్మ ఖానాపురం అనంతమ్మ జ్ఞాపకార్థం సందర్భంగా గ్రామంలో సుందరమైన పార్కును ఏర్పాటు చేశారు. ఇట్టి పార్కులో మహబూబ్నగర్ పార్లమెంట్ మాజీ సభ్యులు ఏపీ జితేందర్ రెడ్డి, టిపిసిసి అధికార ప్రతినిధి రాష్ట్ర కల్లుగీత డిపార్ట్మెంట్ చైర్మన్ నాగరాజ్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్మృతి వనంలో మొక్కలు నాటారు స్మృతి వనం ఏర్పాటు చేయడంపై అభినందనీయమని స్మృతి వనంలో అన్ని రకాల పండ్లు పూల మొక్కలు పెంచడం చాలా బాగుందని వారు కొనియాడారు. ఇట్టి కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అయూబ్ ఖాన్, వార్డ్ కౌన్సిలర్ చెన్నయ్య,మాజీ సర్పంచ్ తిరుపతయ్య మాజీ ఉపసర్పంచ్ భగవంతు, ఆత్మకూర్ యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు సంగేపాగా వంశీ, ఏవైసీ నాయకుల గడ్డం శ్రీకాంత్, పార్టీ అధ్యక్షులు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన పిర్యాదులు పరిష్కారం చేయాలి

**అధికారులకు కలెక్టర్ సూచనలు**



సంగారెడ్డి, సెప్టెంబర్ 30 (తీన్మార్ న్యూస్): ప్రజా సమస్యలు పరిష్కారం చేసినందుకు ప్రభుత్వం ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నాను సంగారెడ్డి కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. సోమవారం సంగారెడ్డి పట్టణంలోని కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ప్రజల సమస్యలు పరిష్కారం చేసినందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. లబ్దాలు ఇచ్చిన దరఖాస్తులను శాఖల వారిగా పంపించి సమస్యను పరిష్కారం చేసినందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి, డిఆర్ఓ పద్మజా రాణి తో పాటు వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు

# ప్రకృతి ని కాపాడే బాధ్యత తీసుకుందాం

**- ప్రకృతి పరిరక్షణకు ప్రతిజ్ఞ**

**- ప్రకృతిని ప్రేమిస్తే ప్రజారోగ్యంకి రక్ష**



నేరేడుచర్ల, సెప్టెంబర్ 30 (తీన్మార్ న్యూస్): కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ రాష్ట్ర కోఆర్డినేటర్ యానాల వెంకట్ రెడ్డి- జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల నందు సిజిఆర్ మరియు తెలంగాణ ప్రభుత్వ విద్యాశాఖ ఆధ్వర్యంలో స్కూల్ ఎర్త్ క్లబ్ - యంగ్ ఎర్త్ లీడర్ ప్రోగ్రాంలో భాగంగా కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ రాష్ట్ర కోఆర్డినేటర్ యానాల వెంకట్ రెడ్డివారి బృందం ఆధ్వర్యంలో పాఠశాలలోగల వృక్షాల్లో పెద్ద వృక్షాన్ని మాతృ వృక్షంగా ఎంపిక చేసి అట్టి వృక్షం చుట్టూ ఉపాధ్యాయులు విద్యార్థులు మానవహారంగా ఏర్పడి "ప్రకృతిపరిరక్షణప్రతిజ్ఞ" చేశారు. అనంతరం పాఠశాల 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు విద్యార్థుల్లో తరగతికి ఇద్దరి చొప్పున 8 మందిని స్కూల్ ఎర్త్ క్లబ్ గా ఎన్నుకొని కమిటీలు వేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ప్రకృతిని కాపాడే బాధ్యత మనం అందరం తీసుకుందామని, ఈ కమిటీలు పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములయి, భావితరాలకు కాలుష్య రహిత ప్రకృతి అందించాలని కోరారు. పర్యావరణంలో భాగంగా భూమాతను కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిదీ అని,మనం మట్టి, గాలి, మరియు నీటితో నిత్యం సంబంధం కలిగి ఉన్నాం కావున ఇవి లేకపోతే మానవునికి మనుగడ లేదని మొక్కల సంరక్షణ, మొక్కలు పెంచేవిధానం,ఔషధ మొక్కల ఉపయోగంపైఅవగాహన కల్పించారు. ప్రతిపిల్లవానికి ప్లాస్టిక్ నివారణ, మొక్కల సంరక్షణ, నీటిని నిల్వచేయడం వంటి పలు అంశాలను విద్యార్థులకు అవగాహన కల్పించి "పుడమి" విద్యార్థి నాయకులను ఎంపిక చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, సిజిఆర్ అడ్మిన్ ఆఫీసర్ అనుదీప్ ఉపాధ్యాయులు పి వీరబాబు ఏం సైదులు రషీద్ ఖాన్ జానకిరాములు శౌరి వెంకటేశ్వరావు అన్నపూర్ణ నరసింహ రావు మాధవి నాగమణి అఫ్రోన్ ఎన్ వి భానుమతి జానయ్య వెంకటరెడ్డి బికోజి పిడి యాదగిరి రామ్మూర్తి బాలు శ్రీనివాస్ రెడ్డి శ్రీనివాసరావు నగేష్ లాల్ విజయలక్ష్మి సరస్వతి వెంకటేశ్వర్లు సిజిఆర్ లీడ్ ఎర్త్ లీడర్స్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

**- ప్రత్యేక అధికారులు విద్యా, వైద్యం, శానిటేషన్లపై శ్రద్ధ వహించాలి**

**- క్రమం తప్పకుండా వసతి గృహాల సందర్శన, తనిఖీలు చేయాలి**

**- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**



మహబూబాబాద్ జిల్లా, సెప్టెంబర్ 30 (తీన్మార్ న్యూస్): సోమవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పోతో కలిసి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వివిధ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉన్న వాటిని గుర్తించి నిజమైన పేద లబ్ధిదారులకు సహాయం చేయాలని అధికారులకు సూచించారు. ఈరోజు ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టరేట్ 14, డిఆర్డిఓ 14, ఎస్టీ వెల్ఫేర్ 9, తహసిల్దార్ మరిపెడ 8, కేసముద్రం 6, డిపిఆర్ఓ 6,



ఎస్సీ కార్పొరేషన్ 5, ఆర్డీవో మహబూబాబాద్, 5, పోలీస్ 4, వైద్య ఆరోగ్యశాఖ 4, ఇలా తదితర విభాగాలకు చెందిన మొత్తం దరఖాస్తులు (131) అందాయని, సంబంధిత విభాగాలకు పంపడం జరిగిందని తెలిపారు. అనంతరం ప్రధాన సమావేశ మందిరంలో ప్రజావాణి దరఖాస్తుల పరిశీలన పరిష్కారం, మండలాల ప్రత్యేక అధికారులతో విద్యా, వైద్యం, సానిటేషన్, వసతి గృహాలు తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలాల ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన గ్రామాలలో షెడ్యూల్ ప్రకారం సానిటేషన్, వైద్యం, విద్య వసతి గృహాల తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో వసతి గృహాలు, అంగన్వాడి కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాలు తనిఖీ నిర్వహించాలన్నారు. విద్యాసంస్థలలో విద్యార్థిని, విద్యార్థులకు ఉత్తమమైన బోధనలతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రతి విభాగం ప్రజలకు పారదర్శకంగా వేగంగా సేవలు అందించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో నర్మద, డిఆర్డిఓ మదన్మోహన్ రాజు, డిపిఓ హరిప్రసాద్, డి డబ్ల్యు ఓ వరలక్ష్మి, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహస్వామి, డిడి గ్రౌండ్ వాటర్ సురేష్, అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పీహెచ్సీ లోని సీనియర్ అసిస్టెంట్ లకి, ఆఫీస్ సిబ్బందితో సమావేశం





మహబూబాబాద్ జిల్లా, సెప్టెంబర్ 30 (తీన్మార్ న్యూస్): జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి మురళీధర్, ఆధ్వర్యంలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని సీనియర్ అసిస్టెంట్ లకి, ఆఫీస్ సిబ్బందికి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. సీనియర్ అసిస్టెంట్ ని ఉద్దేశించి మాట్లాడుతూ, నేషనల్ హెల్త్ ప్రోగ్రాం సంబంధించిన, నిధులను అవసరాలకు ఉపయోగించుకోవాలని, స్టాఫ్ అందరి సర్వీస్ బుక్కులలో ఎంట్రీస్ ఎప్పటికప్పుడు ఎంట్రీ చేయాలని ఇంక్రిమెంట్ సంబంధించిన వివరాలను నమోదు చేయాలని, సర్వీస్ బుక్కులలో వివరాలను అప్డేట్ చేయాలని పేర్కొనడం జరిగింది. ఆఫీస్ సిబ్బంది అందరూ కూడా సమయపాలన పాటించాలని పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ ప్రమీల, ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డాక్టర్ సుధీర్ రెడ్డి, డాక్టర్ సారంగపాణి, డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ శ్రవణ్ కుమార్, ఆఫీస్ సూపరిండెంట్ వల్లీ మహమ్మద్, డిపిఎంఓ రవీంద్రరావు, హెల్త్ సీద్యుకేటర్స్ కె.వి.రాజు, పురుషోత్తం, శారద సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, ఐ సి డిపిహెచ్ఎన్ఓ మంగమ్మ, సీనియర్ అసిస్టెంట్లు ఆఫీస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, మహబూబాబాద్,**

# పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలి

**బీఆర్ఎస్ నాయకుల నిరసన**




పెబ్బేరు, సెప్టెంబర్ 30 (తీన్మార్ న్యూస్): ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కొర్రీలు లేకుండా పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. రూ.2 లక్షల రుణమాఫీ, రైతుభరోసా అమలు చేయాలని పెబ్బేరు మండల బీఆర్ఎస్ నేతలు సుభాస్ చంద్రబోస్ చౌరస్తాలో నిరసన ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఎద్దుల కరుణశ్రీ, వైస్ చైర్మన్ కర్రెస్వామి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వనం రాములు మాట్లాడుతూ ఎన్నికల వేళ ప్రజలకు అమలు కాని హామీలిచ్చి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని నేడు వాటిని నెరవేర్చలేక కాలయాపన చేస్తుందని మండిపడ్డారు. తదనంతరం తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి నాయబ్ తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు

# బొజ్జ తారకం, విజయ భారతి లకు ఎమ్మెల్యే నాయిని నివాళీలు





వరంగల్ జిల్లా, సెప్టెంబర్ 30 (తీన్మార్ న్యూస్): వరంగల్ ప్రెస్ క్లబ్ లో సోమవారం జరిగిన ప్రజా హక్కుల నేత, హైకోర్టు, సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది అమరుడు బొజ్జ తారకం 8వ వర్ధంతి సభలో పాల్గొని తారకం మరియు ఇటీవలే పరమాపదించిన తారకం సతీమణి, ఐఏఎస్ అధికారి రాహుల్ బొజ్జ మాతృమూర్తి, తెలుగు అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ గా సేవలందించిన కీ శే విజయభారతి చిత్రపటానికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి నివాళీలు అర్పించారు. భార్య భర్తలు ఇద్దరు కూడా సమాజ హితంకోసమే పనిచేసారని అన్నారు. పౌర హక్కుల ఉద్యమాల్లో ఎంతో క్రియాశీలంగా పాల్గొంటున్న తారకంకి రాజకీయ నాయకుడిగానే కాకుండా రచయితగా కూడా మంచి పేరుందని తెలిపారు. అంబేద్కర్ ఆశయాలను కొనసాగించిన గొప్ప నేతగా ఎమ్మెల్యే అభివర్ణించారు.

# రైతుల హామీల సాధన కోసం దీక్ష

**- వ్యారంటీ లేని ఆరు గ్యారంటీలు**

**- మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ**

**- మహబూబ్నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మ**

**- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి**








మక్తల్, సెప్టెంబర్ 30 (తీన్మార్ న్యూస్): హైదరాబాదులో సోమవారం రోజు ధర్నా చౌక్ లో తెలంగాణ శాసనసభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన రైతుల హామీ సాధన దీక్ష ధర్నా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన రైతు రుణమాఫీ పై 24 గంటల ధర్నా లో మహబూబ్నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణమ్మ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహబూబ్నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణమ్మ మాట్లాడుతూ అధికారంలోకి వస్తే 6 గ్యారంటీలు 66 పథకాలు ఇస్తామంటూ కల్లబొల్లి మాటలు చెప్పి అలవి కాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ 10 నెలలైనా ఒక్క గ్యారెంటీ కానీ ఒక్క పథకం కానీ పూర్తిగా అమలు చేయలేదని రైతులకు ఇస్తామన్న రెండు లక్షల రూపాయల రుణమాఫీ ఇంతవరకు ఎందుకు చేయలేదని రైతు భరోసా 15000 ఏమైంది అని కౌలు రైతులకు ఇస్తామన్న 12 వేల రూపాయలు ఎవరికన్నా ఇచ్చారా కళ్యాణ లక్ష్మి తులం బంగారం ఎవరికన్నా ఇచ్చారా 4000 రూపాయల పెన్షన్ ఎందుకు ఇవ్వలేదని దుయ్యబట్టారు. మీరు ఇచ్చినటువంటి హామీలను అమలుపరిచేంతవరకు మిమ్మల్ని నిద్రపోనివ్వమని రాబోయే రోజుల్లో నియోజకవర్గాల మండలాల వారీగా ధర్నాలు చేసి రైతుల పక్షాన పోరాటాలు చేస్తామని డీకే అరుణమ్మ హెచ్చరించారు.

# కుక్కల నియంత్రణకు తక్షణ చర్యలు చేపట్టాలి

**మున్సిపల్ కమీషనర్ ను ఆదేశించిన జిల్లా కలెక్టర్**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, సెప్టెంబర్ 30 (తీన్మార్ న్యూస్): కుక్కల వృద్ధి నియంత్రణకు శస్త్ర చికిత్సా కేంద్రం తక్షణ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మున్సిపల్ కమీషనర్ కు ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో కుక్కల వృద్ధి నియంత్రణకు శస్త్ర చికిత్సల కేంద్రం ఏర్పాటుపై మున్సిపల్, పశు సంవర్ధక శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వీధి కుక్కల సంఖ్య పెరుగుతుండటంతో పాటు వాటి ద్వారా ఎదురవుతున్న సమస్యలు, ప్రజలు కుక్కకాటుకు గురవుతున్న సందర్భంగా ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని వృద్ధి నియంత్రణ కు శస్త్ర చికిత్సలు చేసేందుకు కేంద్రం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కుక్కల నియంత్రణలో భాగంగా, వాటికి శస్త్ర చికిత్సలు నిర్వహించి, జనన నియంత్రణ చేయడానికి ప్రత్యేక కుక్కల జనన నియంత్రణ కేంద్రం (%ూదీజ% సెంటర్) ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ చర్య ద్వారా వీధి కుక్కల సమస్యను పరిష్కరించడానికి అవకాశం ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. వీధి కుక్కల సంచారం అధికంగా ఉన్న ప్రాంతాలు, అలాగే కుక్క కాటు జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి ప్రాధాన్యతగా ముందస్తుగా ఆయా ప్రాంతాల్లోని కుక్కలను పట్టి శస్త్ర చికిత్సల కేంద్రంలో శస్త్ర చికిత్సలు చేయాలని, శస్త్ర చికిత్స అనంతరం తిరిగి అదే ప్రాంతంలో క్షేమంగా వదిలి పెట్టాలని ఆదేశించారు. కుక్కల సంఖ్య నియంత్రణ కోసం శస్త్ర చికిత్సల ప్రాధాన్యతను గుర్తించామని, ఆ చర్యల అమలుకు కేంద్రం ఏర్పాటుతో పాటు శస్త్ర చికిత్సలు నిర్వహించే విధముగా చర్యలు చేపట్టాలని మున్సిపల్ పశు సంవర్ధక శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఏ.బి.సి కేంద్రంలో కుక్కలకు శస్త్ర చికిత్సలు నిర్వహించడం ద్వారా వీధి కుక్కల సంఖ్యను నియంత్రించి, కుక్కల కాటు నుండి ప్రజలను రక్షించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమం చేపట్టడం ద్వారా కుక్కల వృద్ధి నియంత్రణతో పాటు ప్రజల ఆరోగ్య పరిరక్షణకు మరియు జంతు సంక్షేమానికి తోడ్పడుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, పశు సంవర్ధక శాఖ అధికారి డా కుమార స్వామి, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛతా హీ సేవ అవగాహన ర్యాలీ

**- పురపాలకలో స్వచ్ఛతా హి సేవ అవగాహన ర్యాలీ**

**- స్వచ్ఛత కొరకు ఒక్క అడుగు**




నేరేడుచర్ల, సెప్టెంబర్ 30 (తీన్మార్ న్యూస్): నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో స్వచ్ఛతా ఐ సేవ 2024 భాగంగా పట్టణ పరిశుభ్రత పరిరక్షణ ప్రధాన లక్ష్యం గా మాస్ స్కిల్ క్లినింగ్స్ కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమం భాగంగా సోమవారం నేరేడుచర్ల పట్టణ స్వచ్ఛతా హి సేవ ర్యాలీని నిర్వహించారు. 6, 10, వవార్డులలో మాస్ క్లీనింగ్ చేయడం జరిగింది. ఈ సందర్బంగా మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, మున్సిపల్ కమిషనర్ ఎడవల్లి అశోక్ రెడ్డి మాట్లాడుతూ పట్టణ ప్రజలు పరిశుభ్రత పచ్చదనం ప్రజలు పర్యావరణాన్ని రక్షించి చెత్తాచెదారం బయట వేయకుండా ఉండాలనీ పట్టణంలోని అన్ని వార్డులలో ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మన బాధ్యత అన్నారు. కార్యక్రమానికి, వైస్ చైర్మన్ ఎలక సరిత, కౌన్సిలర్లు తాళ్లూరి సాయిరా%శీ% మున్సిపల్ సిబ్బంది మెప్కో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కరాటే విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే రేవూరి

హనుమకొండ, సెప్టెంబర్ 30 (తీన్మార్ న్యూస్): హన్మమకొండలోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో సొట్ ఖాన్ కరాటే ఆధ్వర్యంలో జాతీయస్థాయి కరాటే పోటీలు జరిగాయి. ఈ పోటీలకు క్రియేటివ్ కరాటే డో కు చెందిన విద్యార్థిని విద్యార్థులు పాల్గొనగా బాలికల విభాగంలో యస్ మాన్యశ్రీ, జాశ్విక బాలుర విభాగంలో ఆదిత్య, షణ్ముఖ వీరు బంగారు పతకాలు సాధించారుజూనియర్ బాలుర స్పారింగ్ లొ జి చేతన్ బంగారు పథకం సదించినట్లు కోచ్ మాడ సంపత్ తెలిపారు. వీరిని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి అభినందించి భవిష్యత్తులో ఇలాంటి పథకాలు ఎన్నో సాధించి ఎదిగి మంచి పేరు సంపాదించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో క్రియేటివ్ కరాటే డో అధ్యక్షులు, పరకాల మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ, కరాటే కోచ్ మాడ సంపత్ తదితరులు పాల్గొన్నారు.



# నేరాల నియంత్రణకే "కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం"

**- గ్రామాల్లో అనుమానిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వండి**

**- గ్రామాలలో స్వీయ రక్షణ కొరకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి**

**- వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి**



కొనరావుపేట: నేరాల నియంత్రణనే లక్ష్యంగా పోలీస్ శాఖ పని చేస్తుందని అందులో భాగంగానే జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ఆదేశానుసారం కొనరావుపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ధర్మారం గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించి, గ్రామంలో సరైన ధ్రువపత్రాలు, నంబర్ ప్లేట్స్ లేని 21 ద్విచక్ర వాహనాలు ,01 ఆటో స్వాధీనం చేసుకున్నారు. సబంధించిన వాహన దారులు సరైన పత్రలు చూపించి, వాహనాలు తీసుకెళ్ళొచ్చని ఏఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మట్లాడుతూ.. ప్రజల రక్షణ గురించి ప్రజలలో భద్రతాభావం సెన్స్ ఆఫ్ సెక్యూరిటీ కల్పించడం, ప్రజల యొక్క సమస్యలు నేరుగా తెలుసుకొనే అవకాశం ఉంటుందని, పట్టణ, గ్రామంలో, కాలనీలో ఎవరైనా కొత్త వ్యక్తులు గాని నేరస్తులు కానీ వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం కూడా తెలుస్తుందని, గ్రామాల్లో ఎవరైనా అనుమానస్పదంగా తిరుగుతూ వుంటే వెంటనే పోలీసులకు, లేదా డయల్ 100 కాల్ కు చేసి సమాచారం అందించాలని వెంటనే చర్యలు చేపడతాం అన్నారు. గ్రామాల్లో యువత అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, గ్రామాల్లో గంజాయి, గుడుంబా తయారీకి సంబంధించిన సమాచారం ఉంటే పోలీస్ లకు సమాచారం అందించాలని ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుది. గ్రామాలలో మరింత స్వీయ రక్షణ కొరకు సీసీ కెమెరాలను అమర్చుకోవాలని ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందని, భద్రతా పరమైన అంశాలల్లో,నేరాల నియంత్రణ లో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సి.ఐ వెంజటేశ్వర్లు, ఎస్.ఐ లు కిరణ్ కుమార్, అశోక్ ఏ ఎస్ ఐరఘుపతి రెడ్డి, పోలీస్ సిబ్బంది, డిస్ట్రిక్ట్ గార్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

# చెరువు,కుంటలకి తక్షణ మరమ్మత్తులు చేసి నష్ట పరిహారం అందించాలి

**- మెప్మా రాష్ట్ర కమిటీ క్షేత్ర స్థాయి పరిశీలన**

**- మెప్మా రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్**



నెల్లికుదురు : ఇటీవల కురిసిన వర్షాలకు మహబూబాబాద్ జిల్లా లో దాదాపు 52 చెరువు కట్టలు తెగి ముదిరాజు మత్స్యకారులకు సుమారుగా 40 కోట్లు నష్టం జరిగిందని జిల్లా అధికారులు తక్షణమే చెరువుకట్టాలకు మర్మత్తు లు చేపట్టి ముదిరాజులకు జరిగిన నష్టపరిహారాన్ని అందించాలని ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు పులి దేవేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినట్లు తెలిపారు. మండలంలోని మండలంలో రాజుల కొత్తపల్లి, రావిరాల, ఆలేరు, గ్రామాలను మెపా ఆధ్వర్యంలో ముదిరాజులు నష్టపోయిన గ్రామాలను సందర్శించి పరిశీలన చేసే కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. అనంతరం మెపా రాష్ట్ర కార్యదర్శి తోట రమేష్ ముదిరాజ్ అధ్యక్షతన నెల్లికుదురు మండల కేంద్రంలోని స్థానిక విశ్రాంతి భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ.. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు చెరువులు కుంటలు తెగిపోయి అందులో ఉన్నటువంటి చేప పిల్లలని కొట్టుకుపోయి ముదిరాజులకు వచ్చేటువంటి ఆదాయాన్ని నష్టపోయారని అన్నారు. కనీసం కుంటలు చెరువులు తెగి నేల రోజులు దాటినప్పటికీ అధికారులు ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకొని మరమ్మతులు చేయకపోవడం బాధాకరమని అన్నారు. చెరువులలో నీరు ఉండి ఉంటే ముదిరాజులకు జీవనాధారమైన చేప పిల్లలు పెంచుకునే అవకాశం ఉండేదని నేడు అవకాశం లేకపోవడం వల్ల ముదిరాజులు ఎంతో నష్టపోయారని అన్నారు. ఎన్నో కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశరు. ఇప్పటికైనా ముదిరాలకు తగిన న్యాయం చేయకుంటే త్వరలో జిల్లా వ్యాప్తంగా జిల్లా కేంద్రంలో నిరాహారదీక్ష చేస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లావ్యాప్తంగా సుమారుగా 1,50,000మంది మత్స్యకారులు జీవనాధారమైన చెరువులు పై ఆధారపడి జీవిస్తున్నారని చేప పిల్లలను అప్పులు తెచ్చి పోసుకోవడం జరిగిందని, ఇప్పుడు జీవనాధారం లేక అప్పుల పాలు కూడా అయి జీవితం ఆగమ్య గోచరంగా ఉందని, తక్షణమే స్పందించి వారికి ఆర్థిక సహాయాన్ని అందించాలని కోరారు. చేప పిల్లలకు బదులుగా నగదు బదులు ఇచ్చి ముదిరాజుల ఆదుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మెపా రాష్ట్ర ఉపాధ్యక్షులు చిరుత వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శులు దండు చిరంజీవి, సింగారపు రామకృష్ణ, నీరటి రాజు, తోట రమేష్, తోట సురేష్, శ్యామ్, దుండి అశోక్, జెట్టి యాకయ్య, బత్తిని మల్లయ్య, తోట నరసయ్య, యాకయ్య వెంకన్న, యాదగిరి, సుధాకర్, పాటు కొంతమంది పాల్గొన్నారు.

# కమలం ట్రాప్ లో గులాబీ

హైదరాబాద్: బీజేపీ ట్రాప్లో కేటీఆర్ పడ్డారా? అమృత్ టెండర్ల వ్యవహారంలో అధికార పార్టీకి ఎందుకు దొరికిపోయాడు? ఛాలెంజ్ ప్రకారం కేటీఆర్ రాజీనామా చేస్తున్నారా? కేవలం రేవంత్ సర్కార్పై బురద జల్లడమే పనిగా పెట్టుకున్నారా? పరిణామాలు చూస్తుంటే నిజమేనని అనిపిస్తోంది. తెలంగాణలో అమృత స్కీమ్ టెండర్ల వ్యవహారం అధికార-విపక్షాల మధ్య మాటల యుద్ధం తారాస్థాయికి చేరింది. టెండర్ల వ్యవహారంలో తప్పు జరగలేదని నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటానని సవాల్ విసిరారు కేటీఆర్. అసలు నిజాలు తెలుసుకోకుండా ఏకంగా కేంద్రమంత్రికి సైతం లేఖ రాశారాయన. ఎట్టకేలకు టెండర్ల వ్యవహారంపై క్లారిటీ వచ్చేసింది. కేటీఆర్ పొలిటికల్ కెరీర్ క్లోజ్ అయినట్టేనా? రాజకీయాల్లో సవాల్-ప్రతి సవాళ్లు సహజమేనని సరిపెట్టుకుంటారా? సింపుల్గా చెప్పాలంటే బీజేపీ ట్రాప్లో పడి ఇరుక్కుపోయారు కేటీఆర్. నిజాలు తెలుసు కోకుండా అమృత్ టెండర్ల అంశాన్ని బీజేఎల్పీ నేత మహేశ్వర్రెడ్డి తెరపైకి తెచ్చారు. రేవంత్ సర్కార్పై బురద జల్లేందుకు ప్లాన్ చేశారు. కాకపోతే టెండర్ల లోగుట్టు తెలిసి ఆయన సైలెంట్ అయిపోయారు. ఈ వ్యవహారాన్ని కేటీఆర్ అందుకున్నారు. అమృత్ స్కీమ్ టెండర్ల వ్యవహారంపై కేటీఆర్ను ఎవరో తప్పుదోవ పట్టించారని ఆ పార్టీ మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్రెడ్డి క్లారిఫికేషన్ ఇచ్చుకున్నారు. టెండర్లకు సీఎం రేవంత్కు ఎలాంటి సంబంధం లేదన్నారు. తన అల్లుడు సృజన్రెడ్డి.. సీఎంకు సొంత బావమరిది కాదని తేల్చేశారు మాజీ ఎమ్మెల్యే కందాల. సృజన్కు రాజకీయాలతో సంబంధం లేదన్నారు. బిజినెస్లో జాయింట్ వెంచర్లు సహజమేనని, అమృత్ టెండర్లో అదే జరిగిందన్నారు. శోధ కంపెనీలో తన కుమార్తె డైరెక్టరని, అమృత్ టెండర్లలో శోధ కంపెనీకి 29శాతం వాటా ఉందన్నారు.

## డీఎస్సీలో ఎంపికైన అభ్యర్థులకు నేటి నుండి సర్టిఫికెట్ల పరిశీలన

**జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని**

ములుగు జిల్లా, సెప్టెంబర్ 30 (తీన్మార్ న్యూస్): సెప్టెంబర్ 30న వెలువడిన డీఎస్సీ ఫలితాలలో అర్హత సాధించినటువంటి అభ్యర్థులకు వారు దరఖాస్తు చేసినప్పుడు నమోదు చేసుకున్నటువంటి మొబైల్ నెంబర్ కు లేదా మెయిల్ అడ్రస్ కి మెసేజ్ ద్వారా సర్టిఫికెట్ల పరిశీలనకు హాజరుకావాలని వస్తుందని అలాంటివారు ఒకటవ తేదీ అక్టోబర్ మంగళవారం రోజున జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో సంబంధిత పూర్తి ఒరిజినల్ సర్టిఫికెట్లతో పరిశీలనకు హాజరుకావాలని జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ కోసం విభాగం వారీగా వెరిఫికేషన్ కౌంటర్లు ఏర్పాటు చేయబడతాయని, కావున అభ్యర్థులు విధిగా సంబంధిత పూర్తి సర్టిఫికెట్లతో ఉదయం 10 గంటలకు సకాలంలో హాజరై వెరిఫికేషన్ పూర్తి చేసుకోవాలని వారు తెలిపారు.

# మూసీపై తలో మాట....

హైదరాబాద్: "హైదరాబాద్‌లో 28వేల అక్రమ కట్టడాలు ఉన్నాయి. ఇకపై కొత్త వాటికి ఛాన్స్ లేదు. అన్నింటినీ కూల్చివేయాల్సిందే".. సీఎంగా ఉన్నప్పుడు కేసీఆర్ చేసిన వ్యాఖ్యలు ఇవి. నగరానికి వరదలు వచ్చిన సమయంలో, అక్రమ కట్టడాల వల్లే కాలనీలు నీట మునిగిన సందర్భంలో కేసీఆర్ ఈ కామెంట్స్ చేశారు. ట్విస్ట్ ఏంటంటే, కేసీఆర్ వ్యాఖ్యలకు విరుద్ధంగా ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్ వ్యవహరిస్తోంది. తండ్రి ఒక మాట, కుమారుడు మరో బాటలో వెళుతుండడంతో, కేడర్‌ను కన్‌ఫ్యూజ్‌లోకి నెడుతోంది. మూసీ ప్రక్షాళనకు సిద్ధమైన ప్రభుత్వం, అక్రమ కట్టడాల కూల్చివేతకు రెడీ అయింది. నిర్వాసితులకు డబుల్ బెడ్రూం ఇళ్లు ఇస్తామని హామీ ఇచ్చింది. నదిని సర్వాంగ సుందరంగా తయారు చేసేందుకు ప్లాన్ చేసింది. అయితే, బుధవారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫతేనగర్‌లో నిర్మాణం పూర్తి చేసుకున్న ఎస్టీపీని సందర్శించారు. ప్రభుత్వంపై సంచలన కామెంట్స్ చేశారు. మూసీ సుందరీకరణను పాకిస్తాన్ కంపెనీలకు కట్టబెట్టే ప్రయత్నం జరుగుతోందని చెప్పారు. మూసీ సుందరీకరణ పేరుతో వేల కోట్ల కుంభకోణం జరుగుతోందని, కొత్తగా మూసీని శుద్ధి చేయాల్సిన అవసరం లేదన్నారు. తమ హయాంలో కట్టిన ఎస్టీపీలను ఉపయోగించుకుంటే సరిపోతుందని తెలిపారు.

హైడ్రా కూల్చివేతలపై కాంగ్రెస్ నేతలకు ఒక న్యాయం, పేదలకు మరొక న్యాయమా అంటూ ప్రశ్నించారు. హైడ్రా బుల్డోజర్లకు తాను అడ్డంగా ఉంటానని స్పష్టం చేశారు.కేటీఆర్ వ్యాఖ్యలు చూసిన నెటిజన్లు సోషల్ మీడియాలో కేసీఆర్ వీడియోను వైరల్ చేస్తున్నారు. ఆనాడు అధికారంలో ఉండి, అక్రమ కట్టడాలు ఎన్ని ఉన్నాయో తెలిసినా చర్యలు తీసుకోలేదని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో కూల్చివేతలు చేస్తుంటే, మూసీ సుందరీకరణను ఆపేస్తా అంటూ మాట్లాడడం ఏంటని మండిపడుతున్నారు. ప్రజలు పక్కకు పెట్టేడయంతో, మళ్లీ జనాన్ని బురిడీ కొట్టిస్తూ పార్టీ మనుగడ కోసమే బీఆర్ఎస్ తంటాలు పడుతోందని అర్థం అవుతోందని కామెంట్స్ పెడుతున్నారు. చెరువులు, నాలాలను ఆక్రమించి కట్టిన వ్యాపార నిర్మాణాలు, కొత్తగా కడుతున్న భవనాలను మాత్రమే హైడ్రా కూల్చివేస్తోంది. అందులో భాగంగా మూసీని సైతం ఆక్రమించిన కట్టడాలపై సీరియస్ యాక్షన్ తీసుకుంటోంది. నాడు అవే అక్రమాలను కూల్చేస్తామని చెప్పిన కేసీఆర్ వ్యాఖ్యలకు విరుద్ధంగా కేటీఆర్ వ్యాఖ్యలు ఉండటం చర్చనీయాంశంగా మారింది. హైడ్రా తీరును తప్పుబడుతూ అక్రమ కట్టడాలు కూల్చివేస్తే అడ్డుకుంటామని గులాబీ నేతలు చెబుతున్నారు. దీంతో అధినేత ఒకలా పార్టీ నేతలు మరోలా మాట్లాడటం హాట్ టాపిక్‌గా మారింది.

# బతుకమ్మ నుంచి కవిత రీ ఎంట్రీ...

హైదరాబాద్: బీఆర్ఎస్ బాస్ కేసీఆర్ బిడ్డ, ఎమ్మెల్సీ కవిత రాజకీయ అడుగులపై ఆసక్తికర చర్చ జరుగుతోంది. ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్టై బెయిల్‌పై బయటకు వచ్చిన కవిత? ఇప్పటివరకు రాజకీయ కార్యకలాపాలకు దూరంగా ఉంటూ వస్తున్నారు. తన అరెస్టుకు ముందు రాష్ట్ర రాజకీయాల్లో యాక్టివ్‌గా ఉన్న కవిత? బెయిల్ వచ్చి సుమారు నెల రోజులు అవుతున్నా సైలెంట్‌గా ఉండటం పట్ల ఆమె అభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక ఆమె గతంలో ప్రాతినిధ్యం వహించిన నిజామాబాద్‌లోనూ ఇప్పటివరకు అడుగు పెట్టలేదు. ఐతే, రాజకీయ ప్రత్యర్థులు మాత్రం కవితను రెచ్చగొట్టేలా విమర్శల దాడి చేస్తున్నారు. దీంతో విశ్రాంతికి సెలవు ప్రకటించి తనపై రాజకీయ విమర్శలకు దీటుగా సమాధానం చెప్పాలని డిసైడ్ అయ్యారట కవిత. అందుకే తన రీ ఎంట్రీ గ్రాండ్‌గా ఉండేలా ప్లాన్ చేస్తున్నట్లు చెబుతున్నారు. ఇందుకోసం తన బ్రాండ్ బతుకమ్మను వేదికగా ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఉద్యమ కాలం నుంచి బతుకమ్మ సంబరాలతో తనకో బ్రాండ్ సంపాదించుకున్నారు కవిత. ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా బతుకమ్మ సంబురాలకు ప్రాచుర్యం తీసుకువచ్చారు. ఇక కొన్నాళ్లుగా విశ్రాంతి తీసుకుంటున్న కవిత? ఇప్పుడు బతుకమ్మ పండగ ద్వారా మళ్లీ రీ ఎంట్రీ ఇవ్వాలని నిర్ణయించినట్లు చెబుతున్నారు. గతంలో కంటే దూకుడుగా రాష్ట్రవ్యాప్తంగా బతుకమ్మ వేడుకలను నిర్వహించాలని ప్లాన్ చేస్తున్నట్లు చెబుతున్నారు? తనపై వచ్చిన ఆరోపణలు, అభియోగాలకు కౌంటర్ ఇస్తూ ముందుకు వెళ్లాలనుకుంటున్నారని సమాచారం. సరైన వేదిక కోసం చూస్తున్న కవిత? బతుకమ్మ పండుగను సద్వినియోగం చేసుకోవాలనుకుంటున్నారని అంటున్నారు. ఇప్పటికే కవిత పార్టీ సీనియర్స్, మేధావులతో సమావేశమై, రాజకీయ వ్యూహాలపై సమాలోచనలు చేస్తున్నారట. మెజారిటీ నేతలు బతుకమ్మతోనే గ్రాండ్ ఎంట్రీ ఇవ్వాలని సూచన చేసినట్లు చెబుతున్నారు. ఇక కవితను కలుస్తున్న కార్యకర్తలు సైతం బతుకమ్మతోనే ఎంట్రీ ఇవ్వాలని కోరుతున్నారట. మరోవైపు అధికారం కోల్పోయిన నుంచి బీఆర్ఎస్ పార్టీ తీవ్ర ఒత్తిడికి లోనవుతోంది. ఓటమి భారంతో అధినేత ఫామ్ హౌస్‌లోనే ఎక్కువగా గడుపుతుండగా, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు పార్టీ బాధ్యతలను తమ భుజాలపై మోస్తున్నారు. వీరికి కవిత కూడా తోడైతే రాజకీయంగా బలం పుంజుకోవచ్చని భావిస్తున్నారు.

ఇక ప్రజల్లో వెళ్లడానికి సిద్ధమవుతున్న కవితకు పార్టీ ఎలాంటి బాధ్యతలు అప్పగిస్తుంది? ఆమె రోల్ ఎలా ఉండబోతుందనేది క్లారిటీ రావాల్సి ఉంది. కుమార్తె రీ ఎంట్రీ విషయంలో అధినేత కేసీఆర్ ఆలోచనలు ఏంటనేది ఆసక్తికరంగా మారింది. కవితకు పార్టీలో కీలక బాధ్యతలు అప్పగించాలని కేసీఆర్ ఆలోచన చేస్తున్నారంటున్నారు. ఢిల్లీ స్థాయిలో బాధ్యతలివ్వాలా? రాష్ట్ర స్థాయిలోనా? అనేది ఇంకా తెలియరాలేదు. ఏదిఏమైనా కవిత రీ ఎంట్రీతో బీఆర్ఎస్‌లో జోష్ తీసుకురావాలనే ప్లానింగ్ జరుగుతోందంటున్నారు.

# 80కి చేరిన ఉల్లి...

హైదరాబాద్: రాష్ట్రంలో ఉల్లి ధరలు వణికిస్తున్నాయి. ప్రస్తుతం కిలో ఉల్లి ధర రూ.60 నుంచి రూ.80 వరకు పలుకుతోంది. దీంతో సామాన్యుల పాలిట శాపంగా మారింది. ప్రస్తుతం మార్కెట్ వెళ్లాలంటేనే భయపడుతున్నారు. ఉల్లి ధరలు ఆకాశాన్నంటాయి. దీంతో సామాన్యులు ఆందోళనకు గురవుతున్నారు. గతంలో ఉల్లి ధరలు కిలో రూ.20 వరకు పలికిన ధర.. ప్రస్తుతం నాలుగింతలకు ఎగబాకింది. దీంతో సామాన్యులు కొనేందుకు వెనకడుగు వేస్తున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా ఉల్లి సాగు గణనీయంగా తగ్గింది. మరోవైపు వేసిన పంటలు వరదల ధాటికి కొట్టుకుపోయాయి. రానున్న కాలంలో ఉల్లి ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని వ్యాపారస్తులు చెబుతున్నారు. తెలంగాణ వ్యాప్తంగా ఉల్లి ధరలు ఘాటెక్కాయి. దాదాపు అన్ని జిల్లాల్లోని మార్కెట్‌లలో రూ. 50 నుంచి 60 వరకు అమ్ముతుండగా.. స్థానిక దుకాణాల్లో కిలో ఉల్లి ధర రూ.70 కు పైగా విక్రయిస్తున్నారు. ఇటీవల టమాట ధరలు వణికించగా.. తాజాగా, ఉల్లి ధరలు పెరగడంతో సామాన్యులు బెంబేలెత్తుతున్నారు. ప్రస్తుతం అన్ని చోట్ల ఇవే ధరలు కొనసాగుతున్నాయి. ఇక, హైదరాబాద్ విషయానికొస్తే.. ఒక్కో మార్కెట్‌లో ఒక్కో రేటుకు విక్రయిస్తున్నారు. అయితే ఇతర దేశాలకు ఉల్లి ఎగుమతి కారణంగా మలక్ పేటకు వచ్చే ఉల్లి కూడా గణనీయంగా తగ్గింది. దీంతో హైదరాబాద్‌లోని పలు మార్కెట్‌లలో రూ. 70 వరకు విక్రయిస్తున్నారు. మరోవైపు, సామాన్యులు ఉల్లిని కొనడం తగ్గించుకున్నారు. ధరల పెరుగుదల ఫలితంగా అమ్మకాల పరిమాణం కూడా గణనీయంగా తగ్గిందని అంటున్నారు. ఉల్లి దిగుబడి తగ్గడంతో రానున్న రోజుల్లో ధరలు మరింత పెరుగుతాయని వ్యాపారులు అంచనా వేస్తున్నారు. డిసెంబర్ చివరి వరకు ఉల్లి పంటలు అందుబాటులోకి వచ్చే అవకాశం లేదు. దీంతో అక్టోబర్, నవంబర్ నెలలో భారీగా పెరుగుతాయని చెబుతున్నారు. వచ్చే వారంలో ఉల్లి ధరలు కిల రూ.80 వరకు వెళ్లే అవకాశం ఉందని అంటున్నారు. ఒకవేళ డిసెంబర్ నెలలో పంటలు చేతికి వస్తే.. ఈ ధరలు తగ్గే అవకాశం ఉందని అంటున్నారు. హైదరాబాద్ మలకపేట మార్కెట్‌కు మహారాష్ట్ర, కర్ణాటక, మెదక్, కర్నూల్ నుంచి ఉల్లి విపరీతంగా వచ్చేది. వర్షాల నేపథ్యంలో కర్ణాటక నుంచి సైతం దిగుమతి పడిపోయింది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ నగరంలో ఉల్లి సరఫరా కొరత ఏర్పడింది. మలకపేట, బోవెన్ పల్లి, మూసాపేట్, గుడిమల్కాపూర్ తో పాటు ఇతర మార్కెట్‌లకు సైతం గణనీయంగా తగ్గింది.

# మెడికవర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో 2కె రన్

**- రన్ ను ప్రారంభించిన సీనియర్ వైద్యులు జీవన్ రావు, వెంకట రమణ**




కంఠేశ్వర్: ప్రపంచ హృదయ (గుండె) దినోత్సవాన్ని పురస్కరించుకుని గుండె జబ్బుల గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి మెడికవర్ ఆస్పత్రిలో ఆధ్వర్యంలో 2కె రన్ నిర్వహించారు. ఈ మేరకు 2కె రన్ ను నగరంలోని ఆర్ఆర్ చౌరస్తా లో వైద్యులు జీవన్ రావు, వెంకట రమణ లు జండా ఊపి ప్రారంభించారు. ఈ రన్ గాంధీచౌక్, బస్టాండ్, ఎన్టీఆర్ చౌరస్తా మీదుగా ఎల్లమ్మగుట్టలోని మెడికవర్ ఆస్పత్రికి చేరుకుంది. అనంతరం మెడికవర్ హాస్పిటల్స్ వైద్యులు సందీప్ రావు, రవి కిరణ్ లు మాట్లాడుతూ.. ప్రస్తుత కాలంలో, వృద్ధులలోనే కాకుండా యువతలో కూడా గుండె జబ్బుల ప్రమాదం వేగంగా పెరుగుతోందన్నారు. హృదయ సంబంధ వ్యాధులు ప్రపంచవ్యాప్తంగా మరణాలకు ప్రధాన కారణమౌతున్నాయన్నారు. మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లు, ఒత్తిడితో కూడిన జీవితం ఇందుకు ప్రధాన కారణాలని, ముఖ్యంగా జీవనశైలిలో కొన్ని మార్పులు చేసుకోవడం ద్వారా గుండె సంబంధిత వ్యాధులకు దూరంగా ఉండవచ్చన్నారు.

రెగ్యులర్ వ్యాయామం, శారీరక శ్రమ లేకపోవడం కూడా గుండె జబ్బులకు ప్రధాన కారణమన్నారు. వాకింగ్, జాగింగ్ లేదా సైక్లింగ్ వంటి 30 నిమిషాల శారీరక శ్రమను ప్రతిరోజూ చేయడం వల్ల గుండెను బలపరుస్తుందని, శరీరంలో కొవ్వు పేరుకుపోకుండా చేస్తుందని తద్వారా ఊబకాయం, రక్తపోటు, కొలెస్ట్రాల్ను నియంత్రిస్తుందన్నారు. గుండె ఆరోగ్యంగా ఉండాలంటే సమతుల్య ఆహారం చాలా ముఖ్యమని, జంక్ ఫుడ్, చక్కెర, అధిక కేలరీల ఆహారాన్ని నివారించాలన్నారు. వీటికి బదులుగా మీ ఆహారంలో బాదం, వాల్నట్స్, అవకాడో, క్యారెట్ వంటి పోషకాలు అధికంగా ఉండే ఆహారాలను తీసుకోవడం ద్వారా గుండె సిరలను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయన్నారు. ఎక్కువ సేపు మెలకువగా ఉండడం, ఎలక్ట్రానిక్ గాడ్జెట్ లను ఎక్కువగా ఉపయోగించడం వల్ల గుండెపై ప్రతికూల ప్రభావం పడుతుందని అటువంటి పరిస్థితిలో తగినంత నిద్ర (7–8 గంటలు) తీసుకోవాలని, ఒత్తిడిని తగ్గించడానికి యోగా, ధ్యానం చేయాలన్నారు. ఇది శరీరం ఒత్తిడి స్థాయిని తగ్గిస్తుందని, ఇది గుండెకు ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. పోషకాహారం, తగినంత నిద్ర, ఒత్తిడిని తగ్గించడం వంటి ఆరోగ్యకరమైన అలవాట్ల వల్ల గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చని, ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపవచ్చన్నారు. సంవత్సరానికి ఒక్కసారి అయిన ఆరోగ్య వరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ 2కె రన్ లో ఆసుపత్రి ఇంచార్జి స్వామి, మార్కెటింగ్ హెడ్ వినయ్ కుమార్, మేనేజర్ సాయి ప్రసాద్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భిన్న వాతావరణం.. విభిన్న కష్టాలు

**- పంటలపై చీడపీడల ప్రభావం**

**- దిగుబడులపై రైతుల ఆందోళన**




మల్హార్ రావు: భిన్న వాతావరణ పరిస్థితులు పంటల ఎదుగుదల, దిగు బడులపై తీవ్ర ప్రభావం పడనుంది. అధిక వర్షాలు కొన్ని రోజులైతే.. ఎక్కువ ఉష్ణోగ్రతలు మరికొన్ని రోజులు ఇలా విభిన్న మైన మార్పులు వెంటవెంటనే చోటు చేసుకోవడం సాగును ప్రశ్నార్థకంగా చేస్తోంది. ఈ మార్పులు రైతన్నలకు కంటి మీద కనుకులేకుండా చేస్తున్నాయి. పంట ఎదుగుదల, దిగు బడులపై కనపడని ప్రభావం పడటం వల్ల అధిక నష్టాలను చవిచూసే పరిస్థితి ఉంది. వీటిని ఎదుర్కొని సాగును ముందుకు నడిపించాలంటే వ్యవసాయ అదికారుల,శాస్త్రవేత్తల సూచనలు, సలహాలు అత్యవసరమని పలువురు అంటున్నారు.

పంటలపై ప్రభావం..

వాతావరణ మార్పులు వరి, పత్తి, మిరపపై ఎక్కువ ప్రభావం ఉంటుంది. పంటల ఎదుగుదల, దిగుబడులతో పాటు కొత్త రకమైన తెగుళ్ళతో రైతన్నలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. వర్షంతో మెత్తబడిన నేలలు అనంతరం ఉష్ణోగ్రతల వల్ల గట్టి పడటంతో వేరు వ్యవస్థ దెబ్బతిని ఎదుగుదలపై ప్రభావం చూపుతుంది. పంటలు నీటిని తీసుకునే పరిస్థితులు భిన్నంగా మారడంతో దిగుబడుల తగ్గడానికి కారణమవుతుంది. వాతావరణ మార్పుల వల్ల వేడి, ఉబ్బ వాతావరణం వల్ల సాధారణ పెట్టుబడుల కంటే రూ.5 వెలు అధిక భారం పడనుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వరి: ప్రస్తుతం చిరుపొట్టదశలో ఉన్న పేరుగుతున్న ఉష్ణోగ్రతలు, ఉబ్బ వాతావరణం వల్ల సుడిదోమ ఉద్ధృతి పెరిగే అవకాశం అధికం. ఇది నీటిపై భాగంలో దుబ్బులు, మొదళ్ల దగ్గర ఉండి రసం పీల్చాడంతో పైరు పసుపు రంగులోకి మారుతోంది. పత్తిలో పేనుబంక, పచ్చదోమ, తామర పురుగు, తెల్లదోమ పెరిగే అవ కాశం అధికంగా ఉంది. ఇప్పటికే వర్షాలతో అధిక తేమవల్ల 50 శాతం వరకు నష్టం జరిగింది. పెట్టుబడులు కూడా రానిపరి స్థితి ఉండటంతో పత్తి రైతు ఆందోళన చెందుతున్నారు. అధిక ఉష్ణోగ్రతల వల్ల మిరపలో కాండం కుళ్లు తెగులు ఆశిస్తుంది. ఇప్పటికే ఆదిక వర్షాలతో ఈ ప్రభావం ఎక్కువగా ఉండి మొక్కలను మళ్లీ వేసే పరిస్థితి ఉంది. మిరప మొక్కలు నాటడానికే ఎక్కువ ఖర్చు వస్తుందని రైతులు పేర్కొంటున్నారు.

సంరక్షణ చర్యలు చేపట్టాలి..

రైతులు మారుతున్న వాతావరణ మార్పులను దృష్టిలో ఉంచుకొని పంటలను ఆశించే చీడపీడలను ఎప్పటికప్పుడు గమనించాలి దానికి అనుగుణంగా శాస్త్రావేత్తల సూచనలతో సంరక్షణ చర్యలు చేపట్టాలి. అధిక ఉష్ణోగ్రత,ఉబ్బ వాతావరణంతో వివిధ తెగుళ్ళతో వరి, పత్తి,మిరపలపై ప్రభావం ఎక్కువ ఉంటుందని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు.

# నీటి పారుదల వ్యవస్థలో అవినీటి అధికారులు...

హైదరాబాద్: వ్యవసాయరంగంలో ఎండనకా వాననకా ప్రకృతి వైపరిత్యాలకకు ఎదురొడ్డి పంటలు పండిస్తున్న రైతులకు సాయ పడాలన్న ఉద్దేశంతో ఆ సంస్థను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. పొలాలో వ్యవసాయ బావులు ఎండిపో యి.. పంటలు కాపాడుకోలేని పరిస్థితులో ఆ బావులు పూర్తిగా పాడుబడి పో కుండా వాటిలో బోర్లు వేసి తిరిగి నీటివూటను పెంపొందించి రైతుకు చేయూత నివ్వాలన్న లక్షంతో ప్రభుత్వం తెలంగాణ అవినీటిపారుదల అధికారులు సహకార గ్రామిణ నీటిపారుదల సంస్థను ఏర్పాటు చేసింది. అయితే అందులో పనిచేస్తున్న కొందరు ఉద్యోగులు అవినీతి రుచిమరిగి దాన్ని అవినీతిపారుదల సంస్థగా మార్చుకున్నారు. ఆ సంస్థకు చెదిన కీలక స్థానంలో ఉన్న అధికారిని తమ అక్రమాలు కొమ్ముకాసేలా చేసుకుని యధేశ్చగా అవినీతికి పాల్పడుతున్నట్టు తెలిసింది. గ్రామిణ నీటిపారుదల సంస్థ అసలు లక్ష్యాలు ఏనాడో కరుమరుగైపోయాయి. ఇప్పుడు ఆ సంస్థ ఉద్యోగులు ఇతర శాఖల పనులు చేస్తున్నారు. ఏటా వేలకోట్ల విలువైన సిమెంట్ రోడ్లు, మురుగు కాలువల పనులు చేయిస్తున్నారు. నియోజకవర్గ అభివృద్ధి నిధులను అవకాశంగా మలుచుకున్నారు. అనుకూలమైన వారికి అమ్యామ్యాలు అందజేసి కలెక్టర్ల ద్వారా ఈ పనులకు నిధులు మంజూరు చేయించుకుంటున్నారు. ఇందులో పనిచేసే ముగ్గురు అధికారులు తమ బాస్‌ను అవినీతికి జేమ్స్‌బాండ్‌గా మార్చేసుకున్నారన్న విమర్శలు గుప్పుమంటున్నాయి. ఈ అధికారి సారధ్యంలోనే వీరి అవినీతి తెలంగాణకే పరిమితం కాలేదు. తెలుగు రాష్ట్రాలను కూడ దాటి మళయాల రాష్ట్రానికి కూడా పాకిపోయింది. కేరళ రాష్ట్రంలో జల్ జీవన్ మిషన్ పధకం కింద ఈ అవినీతి అధికారుల ముఠా పనులు చేస్తోంది. తెలంగాణ ప్రభుత్వం అనుమతి తీసుకోకుండా పక్కరాష్ట్రాల్లో పనులు చేయడం నేరం అని తెలిసికూడా వీరు ఏడాదిన్నర కాలంగా అక్కడ వందల కోట్ల విలువైన పనులు చేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం నుంచి జీతాలు తీసుకుంటూ అడ్డదారిలో ఈ పనులకు కూడా బినామి కాంట్రాక్టు ఏజెన్సీలను సృష్టించుకున్నారు. ఆర్ఎస్ ఇంజనీరింగ్ ,పద్మావతి ఇన్‌ఫ్రా , జీఎన్‌వి ఇంజనీరింగ్ సర్వీస్ పేర్లతో ఏజెన్సీలను సృష్టించుకున్నారు. ప్రైవేటు ఏజెన్సీలకు ప్రభుత్వ నిధులు అడ్వాన్సుగా ఇవ్వటం నేరం అని తెలిసి కూడా ప్రభుత్వ అనుమతి తీసకుకోకుండానే బినామి కంపెనీలకు గ్రామిణ నీటిపారుదల సంస్థ నుంచి కోట్ల రూపాయలు అడ్వాన్సులు చెల్లించారు. కనీసం ఈ బినామి ఏజెన్సీల నుంచి బ్యాంకు గ్యారేంటీలు కూడా తీసకోలేదని సమాచారం. ఇప్పటికే ఆర్ఎస్ ఇంజనీరింగ్‌కు రూ.6.90కోట్లు , పద్మావతి ఇన్‌ఫ్రాకు రూ.4కోట్లు , జీఎన్‌వికి కూ.2కోట్లు అడ్వాన్సులు ఇచ్చినట్టు తెలుస్తోంది. ఈ కంపెనీలు చేతులెత్తేస్తే నీటిపారుదల సంస్థ ఇచ్చిన అడ్వాన్సు నిధులు నీటిపాలైనట్టే .సంస్థకు చెందిన ఆ ముగ్గురు ఉద్యోగులు తెలంగాణ ప్రభుత్వ ముద్రను వాడేసుకుని కేరళ జల్‌జీవన్ మిషన్ పనులను తమ బినామి ఏజెన్సీలకు కట్టబెట్టించుకున్నారు. వీటికి కనీసం టెండర్ల ప్రక్రియ కూడా నిర్వహించలేదు. మిషన్ పనుల్లో అవసరమైన జిఐ పైపులు ,పివిసి పైపులు ఇతర మెటిరియల్‌ను కొన్ని కంపెనీల నుంచి కారు చౌక ధరలకు నాశిరకానివి కొని , అదే వాటికి అధిక మొత్తంలో బిల్లులు వేయించి సొమ్ము చేసుకుంటున్నట్టు తెలుస్తోంది. తెలంగాణ రాష్ట్రంలో కూడా ఈ సంస్థకు చెందిన కొందరు ఉద్యోగులు సిసి రోడ్లు , డ్రైన్లలో నాశిరకం పనులు చేసి రాజకీయ పలుకుబడితో భారీగా సొమ్ము చేసుకున్నట్టు సమాచారం. ఏ సంస్థలోనైనా చేసిన పనులకు ఆడిట్ జరగాల్సిందే . అయితే గ్రామిణ నీటిపారుదల సంస్థలోని ఆ ఉద్యోగులు తాము చేయించిన పనులకు వారే ప్రవేటు వ్యక్తుల ద్వారా ఆడిట్ రిపోర్టులు తమకు అనుకూలంగా చేయించి ఆడిట్ అధికారుల చేతులు తడిపి రిపోర్టులకు మమ అనిపిస్తున్నారని ఆరోపణలు వున్నాయి. తెలంగాణ సహకార గ్రామిణ నీటిపారుదల సంస్థకు ఎండిగా ఉన్న అధికారిని కొనసాంగించుకుకునేందుకు కోసం ఈ సంస్థలోని ముగ్గరు ఉద్యోగులు ఉన్నత స్థాయిలో చక్రం తిప్పుతున్నట్టు తెలిసింది. పరిశ్రమల శాఖలో జాయింట్ డైరెక్టర్‌గా ఉన్న ఈ అధికారి 2012నుంచి 2015వరకూ డిప్యూటేషన్‌పై నీటిపారుదల సంస్థ ఎండిగా పనిచేశారు. మళ్లి అదే ఆధికారి 2022లో రెండవ సారి ఎండిగా డిప్యూటేషన్‌పై వచ్చారు. ఈ నెల చివరన ఈ అధికారి రిటైర్టు కావాల్సివుంది. ఈ అధికారి విధి నిర్వహణలో చార్జెస్ పడ్డాయి. ఇవి ఇంకా విచారణ దశలోనే ఉన్నట్టు సమాచారం . రిటైర్‌మెంట్ ఆర్డర్స్‌లో చార్జెస్ పెండింగ్‌లోనే ఉన్నట్టు తెలుస్తోంది. ఈ అధికారినే మళ్లీ ఎండిగా కొనసాగించుకునేలా ఆ ముగ్గురు అధికారులు చేస్తున్న విశ్వప్రయత్నాల వెనుక దాగిన మర్మం గ్రామిణ నీటిపారుదల శాఖ కార్యాలయంలో గుప్పుమంటోంది. నీటిపారుదల శాఖలో జరుగుతున్న అవినీతి, అక్రమాలు , అవకతవకలపై ఇప్పటికే విజిలెన్స్ కూడా కన్నేసినట్టు సమాచారం.

# రిజిస్ట్రేషన్ శాఖలో అక్రమ నియామకాలు

**దరఖాస్తులు స్వీకరించకుండానే ఎంపిక ప్రక్రియ నిరుద్యోగుల ఆశలపై నీళ్లు.**

**నిలుపుదల చేయాలని ప్రజాసంఘాల డిమాండ్**

వరంగల్: తమరిని అడిగేవారు ఎవరు అన్న ధీమానో ఏమోగానీ ఉమ్మడి వరంగల్ జిల్లాలోని రిజిస్ట్రేషన్ శాఖలో అక్రమ నియామకాల ప్రక్రియ జోరుగా కొనసాగుతుందని విమర్శలు వినిపిస్తున్నాయి. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న సుమారు 15 సబ్ రిజిస్టర్ కార్యాలయాలు ఉన్నాయి. వాటిలోని ఖాళీలను ప్రభుత్వం ఔట్సోర్సింగ్ విధానంలో భర్తీ ప్రక్రియను గతంలో చేపట్టి భర్తీ చేసింది. ఆ క్రమంలో వరంగల్ పోర్ట్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఖాళీ ఉందన్న కారణంతో ఓ వ్యక్తిని ఔట్సోర్సింగ్ విధానం ద్వారా అప్పట్లో భర్తీ చేసింది. అతను అనారోగ్య కారణాలతో కార్యాలయంకు వెళ్లకపోవటంతో దాన్ని సాకుగా తీసుకున్న స్టాంపులు రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు ఎలాంటి ప్రకటన చేయకుండా ఆ ఖాళీని భర్తీ చేయడం పై అనేక అనుమానాలు వినిపిస్తున్నాయి. ఖాళీల భర్తీపై ప్రకటన చేసినట్లయితే వాటిని ప్రజలకు చూపించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. రెండు నెలల క్రితం ఆ ఖాళీని స్టాంపులు రిజిస్ట్రేషన్ శాఖ భర్తీ చేసింది. జిల్లాలో ఎంతోమంది నిరుద్యోగులు ఉద్యోగాలు లేక ఖాళీగా ఉంటున్న పరిస్థితుల్లో స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖ ఖాళీల భర్తీ కోసం ప్రకటన చేయకపోవడం విడ్డూరంగా ఉందని పలువురు నిరుద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరంగల్ పోర్టు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో భర్తీ చేసిన ఆ వ్యక్తికి ఉన్న అర్హతలు తమకు లేవా అంటూ అధికారుల తీరుపై నిరుద్యోగులు మండిపడుతున్నారు. ఈ నియామకం వెనుక రిజిస్ట్రేషన్ శాఖ ఉన్నతాధికారుల హస్తం ఉందని నిరుద్యోగులు, ప్రజా సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. ఆ భర్తీ వెనుక జరిగిన తతంగం ఏమిటని ప్రజలు అధికారులపై ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. వరంగల్ పోర్ట్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఉన్న ఖాళీని భర్తీ చేయడం కోసం చేపట్టినప్పటికీ అతను వరంగల్ రూరల్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో పనిచేయడంపై ప్రజల అనుమానాలకు బలం చేయకపోయినట్లు అయిందని నిరుద్యోగులు అంటున్నారు. వరంగల్ పోర్టు కార్యాలయంలో గతంలో పనిచేసిన వ్యక్తికి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఈ ప్రక్రియ చేపట్టినట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. జిల్లాలోని సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో ఇటీవల భర్తీ చేసిన అక్రమ ఉద్యోగ నియామకాలను నిలుపుదల చేయాలని నిరుద్యోగులు ప్రజలు ప్రజాసంఘాల నాయకులు అధికారులను ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. డాటా ఎంట్రీ ఆపరేటర్లుగా పనిచేయాల్సిన వారు సబ్ రిజిస్టర్ కార్యాలయాలలో జూనియర్ అసిస్టెంట్ స్థాయి వరకు విధులు నిర్వహించడం పై అనేక సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. గతంలో ఔట్సోర్సింగ్ విధానం ద్వారా పనిచేసిన ఉద్యోగులు కార్యాలయంలో అనేక అవినీతి అక్రమ కార్యక్రమాలకు పాల్పడిన సంఘటనలు ఉన్నాయి. ఐనా అధికారులు వాటిని విస్మరించి కార్యాలయంలో వారికి స్థాయిని మించిన పనులు అప్పగించడంపై ఉద్యోగుల్లో అసంతృప్తి నెలకొంది.

# హైడ్రాపై మండిపడ్డ విపక్ష నేతలు

కూకట్ పల్లి: కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, మాధవరం కాంతారావు హైడ్రా కమిషనర్ రంగనాథ పైన తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసారతు. కూకట్ పల్లి యాదవ బస్తీలో నిన్న రాత్రి ఆత్మహత్య చేసుకున్న బుచ్చమ్మ మృతికి హైడ్రా నిరంకుశ పోకడలే కారణం మాధవరం కృష్ణారావు అన్నారు. హైడ్రా పై దమ్ముంటే అఖిలపక్షం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసారు. శనివారం ఆదివారం వచ్చింది అంటే నగర ప్రజలు భయ భ్రాంతులకు గురయ్యే పరిస్థితిని తీసుకువచ్చారనీ అన్నారు. హైడ్రా ఎవరికీ చెప్పకుంగా డైరక్ట్ గా . ఈహెచ్ఎంసి, పోలీసులను తీసుకువచ్చి ఇళ్లను కూలుస్తూ ప్రజల ఉసురు తీసుకుంటున్నారనీ నేతలు తీవ్రంగా విమర్శించారు.

# వైసీపీ, బీఆర్ఎస్ వ్యూహాలు ఎందుకు ఫెయిలవుతున్నాయి,,

హైదరాబాద్: రాజకీయాల్లో ఒక్కోసారి ఓడలు బండ్లు అవుతాయి.. బండ్లు ఓడలు అవుతుండడాన్ని చూస్తుంటాం. రాజకీయాలు అంటేనే ఎన్నో ఒడిదుడుకులు.. మరెన్నో సవాళ్లు. ఎప్పుడు ఎవరిని ఓటమిని వరిస్తుందో.. ఎవరికి గెలుపు వస్తుందో ఊహించడం తెలియదు. ప్రజల అంచనాలను ఊహించడం కూడా చాలా కష్టం. ఒక్కోసారి రాజకీయాల్లో కురువృద్ధులైనా.. యంగ్ స్టర్స్ చేతుల్లో ఓటమి పాలవుతుంటారు. ఇంకొన్ని చోట్ల పలుకుబడి పనిచేస్తుంటుంది. లేదంటే చేసిన సేవా కార్యక్రమాలు గెలిపిస్తాయి. కొందరి మీద సానుభూతి వర్కవుట్ అవ్వడం చూస్తుంటాం. మొత్తానికి రాజకీయాల్లో కొనసాగాలంటే ఎత్తుగడలు వేయడంతోపాటు.. ప్రత్యర్థి ఆలోచనలకు ఒక మెట్టు పైకి ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉంటుంది. ఇప్పుడు రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన మాజీ ముఖ్యమంత్రులు, బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్, ఏపీలోని వైసీపీ అధినేత జగన్‌మోహన్ రెడ్డిల వైఖరిపై తీవ్ర చర్చ నడుస్తోంది. తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా కేసీఆర్ టీఆర్ఎస్ పార్టీని స్థాపించారు. మొదట్లో ఉద్యమ పార్టీగా ఆవిర్భవించిన టీఆర్ఎస్ ఆ తరువాత పూర్తిగా రాజకీయ పార్టీగానూ మారిపోయింది. అయితే.. ఉద్యమకాలంలో కేసీఆర్ పై ఉన్న నమ్మకం, ఉద్యమంపై ఉన్న మమకారంతో చాలా మంది నేతలు ఆయన వెంట నడిచారు. పార్టీని అక్కున చేర్చుకున్నారు. అటు కేసీఆర్ ఉద్వేగభరిత ప్రసంగాలతోపాటు రెచ్చగొట్టే వ్యాఖ్యలతో అందరినీ ఆకట్టుకున్నారు. అలా ఉద్యమ సమయంలోనే ఆ పార్టీకి చెప్పుకోదగిన విధంగా స్థానాలను కట్టబెట్టారు. తరువాత తరువాత రాష్ట్రం సిద్ధించాక కూడా ఉద్యమ పార్టీని ప్రజలు ఎక్కడా వీడలేదు. ఉద్యమంలో ఎలా అయితే తోడుగా నిలిచారో.. ఆ తరువాత కూడా అంతేస్థాయిలో అక్కున చేర్చుకున్నారు. అలా మొదటి సారి రాష్ట్రంలో ఆ పార్టీకి అధికారాన్ని కట్టబెట్టారు. కేసీఆర్ ఆ విధంగా మొదటి సారి సీఎం అయ్యారు. రాజకీయ చాణక్యుడిగా పేరున్న కేసీఆర్.. అటు రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చూస్తూనే.. ఇటు ఉద్యమ పార్టీని కాస్త పక్కా రాజకీయ పార్టీగా మార్చేశారు. అయినప్పటికీ నేతలు, కార్యకర్తలు కట్టుబడి పార్టీ వెంటే ఉండిపోయారు. ఆ తరువాత మొదటి టర్మ్ ముగిసింది. రెండో టర్మ్‌లోనూ మరోసారి గులాబీ పార్టీ హవానే సాగింది. అలా రెండు పర్యాయాలు కేసీఆర్ ముఖ్యమంత్రిగా కొనసాగారు. ఇక మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం ఆయన డక్కిమొక్కీలు తిన్నారు. పదేళ్ల అధికార పీఠానికి బీటలు పడ్డాయి. ఓటమిని చవిచూడాల్సి వచ్చింది. ఇక జగన్‌మోహన్ రెడ్డి విషయానికి వస్తే తన తండ్రి వైఎస్సార్ రాజకీయవారసత్వాన్ని అందిపుచ్చుకొని జగన్ రాజకీయాల్లో వచ్చారు. ఎంపీగా భారీ మెజార్టీతో విజయాలు సాధించారు. అనుకోకుండా తండ్రి వైఎస్సార్ మరణం పొందడంతో ఆయనకు పెద్ద పరీక్షలే ఎదురయ్యాయి. అయితే.. ముఖ్యమంత్రి ఆశించి ఆయనకు కాంగ్రెస్ అధిష్టానం ఇవ్వలేదు. దాంతో పార్టీ నుంచి బయటకు వచ్చి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని స్థాపించారు. కాంగ్రెస్‌తో కొట్లాడిన ఆయన చివరకు సంవత్సరంన్నర పాటు జైలు జీవితాన్ని గడపాల్సి వచ్చింది. ఇక జైలు నుంచి బయటకు వచ్చాక నిత్యం ప్రజల్లో ఉండిపోయారు. అప్పటికే రాష్ట్ర విభజన జరగడంతో మొదటి సారి ఎన్నికల్లో తన అదృష్టాన్ని పరీక్షించుకున్నారు జగన్. కానీ.. ఎప్పటిలాగే ప్రజలు సీనియారిటీకి పట్టం కట్టారు. చంద్రబాబును సీఎం చేశారు. అలా.. ఐదేళ్లు గడిచాక చంద్రబాబు పాలనపై విసుగు చెందిన ప్రజలు ఆ తదుపరి ఎన్నికల్లో జగన్‌ను ముఖ్యమంత్రిని చేశారు. ఐదేళ్లపాటు ముఖ్యమంత్రిగా కొనసాగిన జగన్.. మొన్నటి ఎన్నికల్లో ఓటమి పాలు కావాల్సి వచ్చింది. వై నాట్ 175 అని అత్యాశతో ప్రచారంలోకి వెళ్లిన ఆయన చివరకు అధికారం కోల్పోవాల్సి వచ్చింది. ఇక్కడ కేసీఆర్, జగన్ మధ్య మంచి సంబంధాలు ఉన్నాయి. జగన్ ప్రమాణ స్వీకారం సందర్భంగా కేసీఆర్ స్వయంగా ఏపీ రాష్ట్రానికి వెళ్లారు. అటు జగన్ కూడా చాలా సందర్భాల్లో కేసీఆర్‌తో భేటీ అయ్యారు. ఒకవిధంగా చెప్పాలంటే ఓ కుటుంబ సభ్యుల్లాగే వారు కలిసిమెలిసి ఉండేవారు. అయితే.. ఇద్దరు కూడా ఒకేసారి అధికారాన్ని కోల్పోవడం కూడా తీవ్ర చర్చకు దారితీసింది. ఇప్పుడు ఇద్దరు కూడా అధికారం కోల్పోయి ఉన్నారు. ఇప్పుడు రెండు రాష్ట్రాల్లోనూ ఆసక్తికర అంశాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా ఏపీకి వచ్చే సరికి లడ్డూ వివాదం రచ్చగా మారింది. కల్తీ నెయ్యితో లడ్డూలు తయారు చేశారంటూ టీడీపీ ప్రభుత్వం పెద్దలు వైఎస్సార్‌పై దుమ్మెత్తిపోస్తున్నారు. ఈ వ్యవహారంలో జగన్ చంద్రబాబు ట్రాప్‌లో పడ్డారనే చెప్పాలి. నెయ్యిలో కల్తీ జరిగితే దాంతో తనకేం సంబంధం అని చెప్పాల్సిన జగన్.. లేదు లేదు నేను నేనే అంటూ నెత్తినేసుకుంటున్నారు. దాంతో ఇప్పుడు ఆయన ఆ వివాదం నుంచి బయటపడడం పెద్ద టాస్క్ అయింది. కల్తీ జరగలేదని మీడియా ముఖంగా చెబుతున్నప్పటికీ ఆయనకు ఆ స్థాయిలో మైలేజీ రావడం లేదనేది వాస్తవం. చంద్రబాబు రాజకీయ చతురత ముందు ఈయన పప్పులు ఉడకడం లేదు అనేది అక్కడ నడుస్తున్న టాక్. అయితే.. దాని నుంచి కొంతైనా కాపాడుకునేందుకు ఇప్పుడు తిరుమల దర్శనానికి వెళ్తున్నారు. ఆయన తిరుమలకు వెళ్లినంత మాత్రానా పడిన ముద్ర పోతుందా..? ల్యాబ్ రికార్డులు తారుమారు అవుతాయా..? అందుకే.. జగన్ రాజకీయ పాఠాలు ఇంకా నేర్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు నిపుణులు అంటున్నారు. ఇప్పుడు ఆయన తిరుమలకు వస్తే అక్కడ ఖచ్చితంగా నిరసనలు ఎదుర్కోవాల్సి వస్తుంది. సో.. అది కాస్త ఆయనకు పెద్ద మైనసే అవుతుంది. గతంలో ఆయన రాజకీయాల కోసం ఎన్నడూ తిరుపతికి వెళ్లింది లేదు. కానీ.. ఈసారి తన నిజాయితీని నిరూపించుకోవాలనే ఉద్దేశంతో తిరుమలకు వెళ్తున్నా ఆ స్థాయిలో నిరసనలు తప్పితే మైలేజీ వస్తుందన్న గ్యారంటీ అయితే లేదు. తెలంగాణలో ఎప్పుడైతే బీఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయిందో అప్పటి నుంచి కేసీఆర్ సైలెంట్ అయ్యారు. దాంతో ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అంతా తానై నడిపిస్తున్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఎప్పటికప్పుడు భగ్గుమంటున్నారు. అయితే.. కేటీఆర్ రాజకీయాలు కూడా జగన్ వలే ఆలోచన లేకుండా ఉంటున్నాయనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఆయన రాజకీయాల్లోకి వచ్చినప్పటి నుంచి ఇంతవరకు ప్రతిపక్ష హోదాను ఎదుర్కోలేదు. మొదటిసారి అధికారం కోల్పోవడంతో ఆవేశంతో ఏదేదో మాట్లాడేస్తున్నారు. ప్రతిపక్షం అంటే ప్రభుత్వం చేస్తున్న ప్రతీ కార్యక్రమాన్ని వ్యతిరేకించడమే అనే ధోరణిలో ఉన్నారు. ప్రజలు తన వ్యాఖ్యల్ని నమ్ముతారా లేదా అని కనీసం ఆలోచన చేయకుండా.. ఎంతసేపూ రేవంత్ రెడ్డిపై విమర్శలు చేస్తున్నారు. అటు సోషల్ మీడియాలోనూ నిత్యం రేవంత్ పై, కాంగ్రెస్ పార్టీపై వ్యతిరేక ప్రచారం సాగిస్తున్నారు. ఇక రేవంత్ రెడ్డి తీసుకొచ్చిన హైడ్రా వ్యవస్థపైనా కేటీఆర్ చేస్తున్న ఆరోపణలకు విలువ లేకుండా పోయింది. ప్రభుత్వ స్థలాల్లో అక్రమంగా కట్టిన వాటినే హైడ్రా కూల్చివేస్తోంది. ప్రైవేటు స్థలాల్లో నిర్మించుకున్న చిన్న గుడిసెను కూడా వారు టచ్ చేయలేదు. కానీ.. దానిపై కేటీఆర్ చేస్తున్న ఆరోపణలు ప్రజాక్షేత్రంలో మాత్రం తీవ్ర విమర్శలకు దారితీశాయనే చెప్పాలి. చివరకు ఆయన మూసీ అక్రమాలను సైతం వ్యతిరేకిస్తుండడం ఇక్కడ కొసమెరుపు. తెలుగు రాష్ట్రాల్లో అధికారం కోల్పోయిన బీఆర్ఎస్, వైసీపీలు ఇప్పుడు ప్రతిపక్ష హోదాలో ఉన్నాయి. దాంతో ఏ ఇష్యూను ఎలా ఎంచుకోవాలి..? ఏ ఇష్యూను ఎలా పాజిటివ్‌గా మలచుకోవాలి..? అనే మినిమం ఆలోచనలు లేకుండా దూకుడుగా వ్యవహారంతోనే వెళ్తున్నారనే టాక్ వినిపిస్తోంది. ఎదుటివారి రాజకీయాలను అంచనా వేయడంలో తడబడుతూ ఏదేదో చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. అటు చంద్రబాబు, ఇటు రేవంత్ రాజకీయాలను అంచనా వేయడంలో విఫలమైతే భవిష్యత్తులో బీఆర్ఎస్, వైసీపీలు మరింత పాతాళానికి పోక తప్పదని నిపుణులు హెచ్చరిస్తు న్నారు. రాజకీయాలు నేర్చుకుంటే వచ్చేవి కాదని..స్వతహాగా చేయాల్సి ఉంటుందని సూచిస్తున్నారు. అందుకే.. ఆవేశాలకు పోకుండా ఆలోచనలతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని, అలా అయితేనే భవిష్యత్తులో అధికారాలు మరోసారి చేతికి లభిస్తాయని అంటున్నారు. లేదంటే ఈ ఇద్దరునేతలరాజకీయంఎంతోకాలంనిలువదనికూడా చెబుతున్నారు.

# బీఎస్పీ ని బలోపేతం చెయ్యాలి..



భువనగిరి: బహుజన్ సమాజ్ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లాలో అభివృద్ధి చేయ్యలని యాదాద్రి జిల్లా ఇన్చార్జ్ గంధమాల లింగస్వామి, రాష్ట్ర నాయకులు బట్టు రామచంద్రయ్య కోరారు. భువనగిరి లో బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు బాసాని మహేందర్ ఆధ్వర్యంలో యాదాద్రి జిల్లా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ సందర్భంగా అధ్యక్షులు బాసాని మహేందర్, యాదాద్రి జిల్లా ఉపాధ్యక్షులుగా గడ్డం వీరస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొమ్ము ప్రకాష్ , జిల్లా కోశాధికారిగా సల్ల భిక్షపతి , జిల్లా కార్యదర్శిగా కోరబోయిన పాండు, ఆలేరు అసెంబ్లీ ఇన్చార్జిగా మొరిగడి శ్రీశైలం గౌడ్ , భువనగిరి అసెంబ్లీ ఇన్చార్జిగా గుండు కృష్ణ గౌడ్ , భువనగిరి అసెంబ్లీ అధ్యక్షులుగా సుక్క శ్రీకాంత్, భువనగిరి అసెంబ్లీ కోశాధికారిగా బండారు జహంగీర్ ని నియమించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మండల అధ్యక్షులు సోమరిషి , పోచంపల్లి మండల అధ్యక్షుడు మీసాల సైదులు, బీబీనగర్ మండల అధ్యక్షులు రాంపల్లి నర్సింగరావు, సీనియర్ నాయకులు బూడిద రాజకుమార్, జి. అశోక్ పాల్గొన్నారు.

# శాంతి స్థాపన కొరకు జేఐహెచ్ లో చేరండి



కమాన్ పూర్: శాంతి స్థాపన కోసం జమాతే ఇస్లామీ హింద్ లో చేరాలని తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎం కె ఎం జఫర్ అన్నారు. గోదావరిఖని లోని 8 ఇంక్లైన్ కాలనీ జమాత్ ఇ ఇస్లామీ హింద్ లైబ్రరీ లో జరిగిన కార్యక్రమంలో శాంతి స్థాపన కోరకు జేఐహెచ్ సభ్యులు–గ చేరి బలోపేతం చేయలని పిలుపు నిచ్చారు జమాత్ ఇస్లామీ హింద్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎం.కె.ఎం. జఫర్ ముఖ్య అతిథి గా పాల్గోని మాట్లాడుతు రామగిరి, పాలకుర్తి, రామగుండం, ముత్తారం, ఓడేడు మండల ఇంచార్జి ల మీటింగ్ లో వాలంటీర్లు, కార్యకర్తలను ల జమాత్ సభ్యులు ( అర్కాన్ )గా చేరమని కోరరు–రాష్ట్ర కార్యదర్శులు– నయీముద్దీన్, అలీముద్దీన్, జిల్లా అధ్యక్షుడు – ముజమ్మిల్ ఇర్ఫాన్, స్థానిక అధ్యక్షుడు మేరాజ్ అహ్మద్, వైస్ ప్రెసిడెంట్ క్వాజీ ముహమ్మద్ ఇస్మాయిల్ నిజామీ,సయ్యద్. జావీద్ అక్మల్ హుస్సేనీ–డిప్యూటీ జనరల్ మేనేజర్,అహ్మద్ పాషా, అబ్దుల్ రజాక్,మక్సూద్ అహ్మద్ ఖాన్,అక్బర్, అజారుద్దీన్, సిరాజుద్దీన్, మిన్హాజ్ ఉద్దీన్, ఫయాజ్, నయీముల్లా, అబ్దుల్ ఖలీక్, మునవ్వరుద్దీన్, ఖాజా మొయినుద్దీన్,గౌహర్ అంజుమ్, హుస్నా తక్రీమ్, తదితరులు పల్గొన్నారు

# చారిత్రాత్మక భవనాలకు కొత్త హంగులు

హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం పర్యాటక రంగానికి పెద్ద పీట వేయనుందా ? ప్రజా ప్రభుత్వం లక్ష్యం ఏంటి ? సంక్షేమం, అభివృద్ధిని రేవంత్ సర్కార్ జోడు ఎడ్లుగా పరుగులు పెట్టిస్తోందా ? ఈ జాబితాలో టూరిజం రంగాన్ని సైతం చేర్చనుందా అని అంటే మాత్రం సమాధానం అవుననే చెప్పాల్సి వస్తుంది. ఎందుకంటే చారిత్రాత్మక భవనాలకు తాము ప్రయారిటీ ఇస్తామంటున్నారు ప్రభుత్వాధినేత. హైదరాబాద్ మహానగరంలోని పలు పురాతన మెట్ల బావుల పునరుద్ధరణ కోసం సీఐఐతో పర్యాటక శాఖ ఒప్పందం చేసుకుంది మూసీ పరివాహక ప్రాంతంలో చారిత్రాత్మక భవనాలను పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దుతామని, ఇందుకోసం పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని కోరారు. హైదరాబాద్ సంస్కృతిని ప్రతిబింబించే కట్టడాల పరిరక్షణలో భాగం కావాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సంక్షేమంతో పాటే పర్యాటక రంగాన్ని పరుగులు పెట్టిస్తామని స్పష్టం చేశారు. ఇందులో భాగంగానే మూసీ ప్రక్షాళన కార్యక్రమాన్ని సైతం తమ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు. గత ప్రభుత్వాల నిర్లక్ష్య ఫలితమే ఎన్నో హిస్టారికల్ బిల్డింగ్స్ శిథిలావస్థకు చేరుకున్నాయన్నారు. పాత అసెంబ్లీ భవనాన్ని పునరుద్ధరించేందుకు నిర్ణయించామని, త్వరలోనే అక్కడ శాసనమండలి ఏర్పాటు చేస్తామన్నారు. ప్రస్తుత మండలి ఉన్న జూబ్లీహాల్‌కు చారిత్రక ప్రాధాన్యత ఉందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. స్పెషల్ టెక్నాలజీ ఉపయోగించి ఆ భవనాన్ని నిర్మించారన్నారు. దాన్ని భవిష్యత్ తరాలకు సైతం అందించేందుకు కృషి చేస్తున్నామని, అందుకే జూబ్లీహాల్ ను దత్తత తీసుకుని పరిరక్షించాలని సీఐఐని కోరారుఇక నైజాం కట్టడాల్లో మరో పురాతనమైనది ఉస్మానియా ఆస్పత్రి. ఈ భవనాన్ని సైతం పరిరక్షిస్తామన్నారు. అయితే ఆస్పత్రిని గోషామహల్ స్టేడియానికి తరలిస్తున్నామన్నారు. హైకోర్టు భవనం హెరిటేజ్ భవనంగా విరాజిల్లుతోందని, దీని పరిరక్షణలో భాగంగానే ఉన్నత న్యాయస్థానాన్ని సైతం తరలిస్తున్నామన్నారు. హైకోర్టు నూతన భవన నిర్మాణం కోసం రాజేంద్ర నగర్ ప్రాంతంలో దాదాపు 100 ఎకరాల స్థలాన్ని కేటాయించామన్నారు. హైదరాబాద్ సిటీ కాలేజ్ బిల్డింగ్ సహా పురానాపూల్ బ్రిడ్జి లాంటి చారిత్రక కట్టడాల పరిరక్షణకు నడుం బిగించాల్సిన అవసరాన్ని సీఎం నొక్కి చెప్పారు. ఈ జాబితాలో ఇప్పటికే 400 ఏళ్ల నాటి చార్మినార్ పరిరక్షణ ప్రాజెక్ట్ కొనసాగుతోందని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనలకు పలువురు పారిశ్రామికవేత్తలు సానుకూలంగా స్పందించడమే కాదు పురాతన బావులను సైతం దత్తత తీసుకున్నారు. ఇందులో భాగంగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఒప్పంద పత్రాలను సైతం అందజేయడం విశేషం. ఉస్మానియా యూనివర్సిటీలోని మహాలఖా మెట్ల బావి పునరుద్ధరణకు మరో కార్పోరేట్ సంస్థ ఇన్ఫోసిస్ ముందుకు వచ్చింది. మంచిరేవుల మెట్ల బావిని సాయి లైఫ్ సంస్థ దత్తత తీసుకోగా, ఇక సాలార్ జంగ్, అమ్మపల్లి బావులను భారత్ బయోటెక్ సంస్థ పునరుద్ధరించబోతోంది. అడిక్‌మెట్ మెట్ల బావి, దొడ్ల డైరీ, ఫలక్ నుమా మెట్ల బావి టీజీఆర్టీసీ తీర్చిదిద్దనుంది. ఇక ప్రఖ్యాత రెసిడెన్సీ మెట్ల బావి పరిరక్షణ బాధ్యతను కోఠి ఉమెన్స్ కాలేజీ స్వీకరించింది. ప్రభుత్వ విద్యార్థులకు రేవంత్ సర్కార్ మరో అద్భుత కానుకను అందించింది. రాష్ట్రంలోని పర్యాటక, చారిత్రక ప్రాంతాలను ఉచితంగా సందర్శించే అవకాశం కల్పించింది. స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ మాటను వెల్లడించడంతో రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువకుంటున్న విద్యార్థులు సంబురపడుతున్నారు. ఈ పథకం పేరును తెలంగాణ దర్శినిగా అమలు చేస్తున్నారట. ఇందుకు సంబంధించిన జీఓను ప్రభుత్వం ఇప్పటికే జారీ చేసిందని రేవంత్ అన్నారుతెలంగాణ దర్శిని విద్యార్థులు తరగతి గదిలో కూర్చొని విషయాలను పాఠాలుగా వినడం కంటే ప్రత్యక్షంగా చూసి అనుభవించడం వల్ల ఎక్కువ జ్ఞానాన్ని పొందుతారనే శాస్త్రీయ నిరూపణలున్నాయి. ఈ నేపథ్యంలో చారిత్రక, పర్యాటక ప్రాంతాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడం కోసం తెలంగాణ దర్శిని కార్యక్రమాన్ని తలపెట్టారు. రెండో తరగతి నుంచి డిగ్రీ వరకు విద్యార్థులను కేటగిరీలుగా విభజించి, ఆయా ప్రాంతాల్లోని పర్యాటక క్షేత్రాలను చూపిస్తారు. రవాణా, ఇతరత్రా ఖర్చుల కోసం ప్రభుత్వం రూ12.10 కోట్ల నిధులు విడుదల చేసింది. తొలి దశలో 1లక్ష మంది విద్యార్థులను పర్యాటక స్థలాలకు తీసుకెళ్లాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. నోడల్ ఆఫీసర్లు నియమించే కమిటీలు సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ కార్యక్రమాన్ని నిర్వహిస్తాయి. తెలంగాణ దర్శినికి సంబంధించిన విధివిధానాలను జీవోలో పొందుపర్చారు. హైదరాబాద్ సంస్కృతిని ప్రతిబింబించే చారిత్రక కట్టడాలను పరిరక్షిస్తూ వాటిని పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దాలన ముఖ్యమంత్రి సంకల్పానికి అడుగు ముందుకు పడింది. పలు చారిత్రక పురాతన మెట్ల బావుల పునరుద్ధరణకు కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ ప్రతినిధులు ముందుకొచ్చారు. సీఐఐ తెలంగాణ కౌన్సిల్ ప్రతినిధులతో సీఎం గారు సచివాలయంలో సమావేశమయ్యారు. టూరిజం మంత్రి జూపల్లితో పాటు ఉన్నతాధికారుల సమక్షంలో జరిగిన ఈ సమావేశంలో నగరంలోని పురాతన మెట్ల బావుల పునరుద్ధరణకు ఆయా సంస్థలు ముందుకొచ్చి సీఎం సమక్షంలో పర్యాటక శాఖతో ఒప్పందాలు చేసుకున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ మాట్లాడుతూ? హైదరాబాద్ చారిత్రక కట్టడాలను పరిరక్షించాల్సిన అవసరం ఉందని చెప్పారు. వాటి పరిరక్షణ కోసం పారిశ్రామిక వేత్తలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మూసీ పరివాహన ప్రాంతంలో చారిత్రక భవనాలను పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దుతామని, మూసీ ప్రక్షాళన కార్యక్రమం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని చెప్పారు. పాత అసెంబ్లీ భవనాన్ని పునరుద్ధరిస్తున్నామని, త్వరలోనే అందులో శాసనమండలి కార్యకలాపాలు నిర్వహిస్తామని వెల్లడించారు. జూబ్లీహాల్‌కు చారిత్రక ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకుని దాని పరిరక్షించే బాధ్యత తీసుకోవాలని సీఐఐకి సూచించారు.

# గుర్తు తెలియని వ్యక్తులచే భూలక్ష్మి ప్రతిమ తొలగింపు.



కమాన్ పూర్: కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామంలో రాత్రి భూలక్ష్మి విగ్రహాన్ని ఎట్టుకెళ్లిన గుర్తుతేలియని వ్యక్తులు అక్కడికి కొంత దూరంలో గడ్డి వాము ప్రక్కన చెట్ల పొదల్లో వదిలిపెట్టారు. విషయం తెలుసుకుని సంఘటన స్థలానికి వచ్చిన ఎస్. ఐ కొట్టె ప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు గాలింపు చేపట్టాగా చెట్ల పొదల్లో లభించింది. అనంతరం పంబాల వాళ్ళు భూలక్ష్మి విగ్రహాన్ని ప్రత్యేక పూజలా మధ్య పునః ప్రతిష్ట చేశారు. కాగా ఈ దురాగతానికి పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామ నికి చెందిన పలువురు విలేకరుల సమావేశంలో కోరారు. ఈ సమావేశంలో పోల్దాసరి సాయికుమార్ చొప్పరి తిరుపతి బర్ల సదానందం బొమ్మగాని అనిల్ కుమార్ మారబోయిన ముత్యాలు కుమార్ ఇరుగురాళ్ల తిరుపతి చొప్పరి గట్టయ్య ఎలబోయిన రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి ప్లాంట్ లో వరుస దొంగతనాలు...

నల్గొండ: నల్గొండ జిల్లాలో కడుతున్న యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ వరుసగా చోరీలు జరుగుతున్నాయి. కోట్ల విలువైన మెటీరియల్ పక్కదారి పడుతోంది. నిర్మాణ పనుల కోసం..విలువైన ఐరన్, అల్యూమినియం, రాగి ఇతర సామాగ్రి వేల టన్నుల మెటీరియల్ వాడుతున్నారు. వివిధ ప్రాంతాలు, దేశాల నుంచి సామాగ్రిని తెప్పించి ప్లాంట్ దగ్గరలో నిల్వ చేస్తున్నారు. ఆ మెటీరియల్ భద్రత కోసం వాచ్ టవర్లు ఏర్పాటు చేశారు. గతేడాది నుంచి స్థానిక పోలీసులను కాదని.. భద్రతను ాఖఈకు అప్పగించారు. పర్యవేక్షణ చేసేందుకు ఒక డీఎస్పీ, ఇద్దరు సీఐ స్థాయి అధికారులు, 40 మంది సిబ్బందిని ఉంటున్నారు. ఇంత టైట్ సెక్యూరిటీ ఉన్నా..యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లోకి వెళ్లాలంటే అంత ఈజీ కాదు. ఎవర్నీ కూడా ప్రధాన గేటు లోపలికి కూడా అనుమతించరు. లోపలికి వచ్చేవారి..వెళ్లేవారి వివరాలు అన్ని రికార్డవుతాయి. మీడియాను కూడా గేట్ దగ్గరే ఆపివేస్తారు. ఇంత కట్టుదిట్టమైన భద్రత ఉన్నా..కోట్ల విలువ చేసే మెటీరియల్ చోరీకి గురవడం చర్చనీయాంశంగా మారింది. కొందరు ప్లాంట్ సిబ్బంది సహకారంతో అక్రమార్కులు ముఠాగా ఏర్పడి విలువైన సామగ్రిని తరలిస్తూ కోట్ల రూపాయలను జేబుల్లో నింపుకుంటున్నారని ఆరోపణలు వస్తున్నాయి. మే నెలలో విలువైన అల్యూమినియం షీట్లను అక్రమంగా తరలిస్తున్న రెండు వాహనాలను అదుపులోకి తీసుకున్న పోలీసులు ఆ కేసుకు సంబంధించి 11 మందిని అరెస్ట్ చేశారు. దాదాపు 6 కోట్ల విలువైన సామాగ్రిని పక్కదారి పట్టించినట్లు అంచనా వేశారు. వారి నుంచి 71 లక్షల మెటీరియల్, 20 లక్షల విలువైన కారు, ఆటో, 58 లక్షల నగదుతో కలిపి మొత్తం 1.49 కోట్ల రూపాయల సొత్తును స్వాధీనం చేసుకున్నారు. లేటెస్ట్‌గా ప్లాంట్‌లో మళ్ళీ మెటీరియల్ చోరీ జరిగింది. ప్లాంట్ నుంచి ఐరన్, అల్యూమినియం, ఇతర మెటీరియల్‌ను చోరీ చేసి తరలిస్తున్న ముఠాను పోలీసులు పట్టుకున్నారు. ముగ్గురు యువకులు ముఠాగా ఏర్పడి యాదాద్రి పవర్ ప్లాంట్ నుంచి ఐరన్, అల్యూమినియం, ఇతర విలువైన మెటీరియల్‌ను తరలిస్తున్నట్లు చెబుతున్నారు. థర్మల్ పవర్ ప్లాంట్ పనులను దక్కించుకున్న కాంట్రాక్ట్ సంస్థల ఉద్యోగులు, కొందరు ఇంజనీర్లు..దొంగల ముఠాతో కుమ్మక్కై ఐరన్, అల్యూమినియం చోరీ చేసి..ఐరన్ స్క్రాప్ వ్యాపారులకు అమ్ముతున్నట్లు పోలీస్ విచారణలో తేలింది. మిర్యాలగూడలోని ఓ ఐరన్ స్క్రాప్ షాప్ యజమాని యాదాద్రి పవర్ ప్లాంట్ నుంచి చోరీ చేసిన మెటీరియల్ కొంటున్నట్లు పోలీసులు గుర్తించినట్లు తెలిసింది. ఆ దొంగల ముఠాతో పాటు మెటీరియల్ కొంటున్న వ్యాపారులను పోలీసులు అరెస్ట్ చేశారు. ప్లాంట్ నుంచి రెండేళ్లుగా అల్యూమినియం, బ్రాస్, జిఐ బండిల్స్ సహా ఇతర మెటీరియల్ చోరీ అవుతోంది. ప్లాంట్‌లోని ఇంజనీర్లు, కాంట్రాక్ట్ సంస్థల ఉద్యోగులు.. అక్రమార్కులతో కలిసి మెటీరియల్ చోరీకి సహకరిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. 2023 నుంచి ఈ ఏడాది ఫిబ్రవరి వరకు పలుమార్లు మెటీరియల్ దొంగతనం జరిగినట్లు ఃఊఇఌ ప్రతినిధులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కట్టుదిట్టమైన భద్రత, సీసీ కెమెరాల నడుమ ఉన్న స్టోర్ యార్డ్ నుంచి భారీ స్థాయిలో మెటీరియల్ పక్కదారి పడుతుంటే అధికారులు, సిబ్బంది గుర్తించలేకపోవడం ఏంటన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. దీని వెనక పలువురు అధికారులతో పాటు భద్రతా సిబ్బంది పాత్ర ఉందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే దొంగిలించిన మెటీరియల్ అమ్మేయగా వచ్చిన డబ్బులతోనే అందరినీ మేనేజ్ చేసి తప్పించుకున్నారట. అందుకే అసలు నిందితులను వదిలేసి కేవలం మెటిరియల్ తరలిస్తున్న వారిని.. కొనుగోలు చేసేవారు మాత్రమే అరెస్ట్ అవుతున్నారన్న చర్చ జరుగుతోంది. ప్లాంట్ నుంచి ఇప్పటికే దాదాపు 7 కోట్ల విలువైన మెటీరియల్ మాయమైనట్లు అధికారిక ఫిర్యాదుల ఆధారంగా పోలీసులు చెబుతున్నారు. కానీ చోరీ అయిన మెటీరియల్ విలువ 20 కోట్ల నుంచి 30 కోట్లకుపైగా ఉంటుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ అక్రమ దందాపై సమగ్ర దర్యాప్తు చేసి అసలు గుట్టు విప్పాలని డిమాండ్లు వినిపిస్తున్నాయి. ఇంటి దొంగను ఈశ్వరుడైన పట్టలేడన్న సామెత తెలిసిందే. ఇప్పుడా ఇంటి దొంగను కనిపెట్టే పనిలో పడ్డారు అధికారులు. మరోవైపు యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లో మెటీరియల్ పక్కదారి పట్టడంపై రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రత్యేక పెట్టినట్లు తెలుస్తోంది.

# ఎలక్ట్రికల్ బైకులో మంటలు

కుత్బుల్లాపూర్: సూరారం పోలీస్ స్టేషన్ పరిధి సూరారం చౌరస్తా లో గల ఆదిత్య మెడికల్ షాప్ ముందు ఎలక్ట్రికల్ బైక్ లో మంటలు చెలరేగాయి. దాంతో ఎలెక్ట్రిక్ వాహనం పూర్తిగా దగ్ధమయింది. పక్కనే గల మెడికల్ షాప్ కు కుడా మంటలు అంటుకోవడంతో షాపు ముందు భాగం పాక్షికంగా దగ్ధమయింది. ఈ నేపథ్యంలో రోడ్డుపై ట్రాఫిరక్ స్థంభించింది. వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. ఫైర్ సిబ్బం?ది సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేసారు. ఎలక్ట్రిక్ వాహనం బ్యాటరీ ఛార్జ్ చేస్తుండగా మంటలు వచ్చాయిద

# ఓటర్ లిస్టు పబ్లికేషన్ చేసిన ఎంపీడీఓ



రామగిరి : రామగిరి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీ ఎన్నికలు 2024 లో భాగంగా ఓటర్ లిస్ట్ ఫైనల్ పబ్లికేషన్ 17 గ్రామ పంచాయతీ కార్యాలయాలతో పాటు రామగిరి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ బద్రి శైలజారాణి పబ్లిష్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మండలంలోని గ్రామాల వారీగా పురుషులు, మహిళల ఓటర్ల లిస్టు ప్రకారం ఈ విధంగా ఉన్నాయి. ఆదివారంపేట గ్రామపంచాయతీలో 619 పురుషులు ఉండగా.. 631 మంది మహిళలు ఉన్నారని, మొత్తం 1250 ఓట్లు కాగా బేగంపేట గ్రామంలో 1529 మంది పురుషులు ఉండగా 1592 మంది మహిళలు కాగా మొత్తం ఓటర్ల సంఖ్య 3121 అలాగే బుధవారం పేటలో 622 మంది పురుషులు ఉండగా 603 మహిళల మొత్తం 1225 ఓట్లు కాగా చందనాపూర్ లో 491 ఓట్లు పురుషులు ఉండగా 496 ఓట్లు మహిళలు ఈ కాగా మొత్తం 987 అదేవిధంగా జల్లారంలో 726 ఓట్లు పురుషులకు కాగా 798 మహిళల ఓట్లు మొత్తం కలిపి 1524 అదే విధంగా కల్వచర్ల గ్రామంలో 2198 పురుషుల ఓటర్లు ఉండగా 2237 మహిళా ఓటర్లు కాగా మొత్తం 4435 అలాగే లద్నాపూర్ గ్రామంలో 964 పురుషులు ఉండగా 984 మహిళలు కాగా మొత్తం 1948 కాగా లొంకకేసారం గ్రామంలో 237 పురుషుల ఓటర్లు ఉండగా 240 మహిళా ఓట్లు కాగా మొత్తం 477 ఓట్లు అదేవిధంగా ముస్త్యాల గ్రామంలో 603 పురుషులు కాగా 627 మహిళా ఓటర్లు ఉండగా మొత్తం కలిపి 1230 అలాగే నాగేపల్లిలో 1025 పురుష ఓటర్లు ఉండగా1016 మహిళా ఓటర్లు ఉండగా మొత్తం కలిపి 2041 అదేవిధంగా నవాబ్ పేటలో 404 పురుష ఓటర్లు ఉండగా 402 మహిళా ఓటర్లు ఇతరులు 1 ఉండగా మొత్తం కలిపి 807 ఉండగా పన్నూర్ గ్రామంలో 2807 ఓట్లు పురుషులై ఉండగా 2591 మహిళా ఓటర్లు ఉండగా మొత్తం కలిపి 5398 కాగా పెద్దంపేట గ్రామంలో 1159 మంది పురుషులు ఉండగా 1089 మహిళలు ఉన్నారు మొత్తం కలిపి 2248 కాగా రాజాపూర్ గ్రామంలో 456 మంది పురుష ఓటర్లు ఉండగా 509 మంది మహిళా ఓటర్లు మహిళ హొటల్ కాగా మొత్తం కలిపి 965 ఓట్లు ఉండగా రత్నాపూర్ లో 1529 మంది పురుషుల ఓటర్లు ఉండగా 1533 మంది మహిళా ఓటర్లు కాగా మొత్తం కలిపి 3062 అలాగే సుందిళ్ల గ్రామంలో 1452 మంది పురుష ఓటర్లు ఉండగా 1467 మంది మహిళా ఓటర్లు కాగా మొత్తం కలిపి 2919 ఉండగా అలాగే వెంకట్రావుపల్లి గ్రామంలో 1891 పురుష ఓటర్లు ఉండగా 1753 మహిళా హొటల్ కాగా మొత్తం కలిపి 3664 కాగా మండల వ్యాప్తంగా పురుష ఓటర్లు 18,712 కాగా మహిళా ఓటర్లు 18,568 అదేవిధంగా మండల వ్యాప్తంగా ఓటర్ల సంఖ్య 37,281 అని తెలిపారు.

# అంతరాలు లేని సమాజాన్ని నిర్మిద్దాం..



ఆర్మూర్ : అంతరాలు లేని సమాజాన్ని నిర్మిద్దాం అని సీపీఐ ఎంఎల్ డివిజన్ కార్యదర్శి బి దేవారం అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే ఏర్పాటుచేసిన సత్యశోధక్ సమాజ్ నేటికీ152 సంవత్సరాలు కావస్తున్న సందర్భంగా మండలంలోని అమీనాపూర్ గ్రామంలో ఆదివారం కుల నిర్మూలన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సబ్ డివిజన్ నాయకులు రమేష్ అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగ విచ్చేసిన డివిజన్ కార్యదర్శి మాట్లాడుతూ మహా త్మా పూలే సావిత్రిబాయి పూలే ఈ సమాజ మార్పు కోసం కులాలు లేని నవ సమాజం కోసం, అంతరాలు లేని వ్యవస్థ కోసం, పోరాడారు.అగ్రవర్ణాలకు ఎదురుగా నిలబడి మతోన్మాదులను ఎదిరించి అందరికీ విద్యా అవసరం అని వారి జీవన విధానంలో మార్పు కోసం అందరికీ చదువు ఉండాలని ఆలోచించారు.

దేవుడి పేరుతో మతాల పేరుతో కులాల పేరుతో ప్రజల పైన అసమానతలు అంటరానితనాల అమలుపరిచే బ్రాహ్మణ వ్యవస్థను ఆయన ప్రశ్నించారు. కులాంతర వివాహాలు వర్ధిల్లాలని , కులం కుళ్ళు నశించాలని సత్యశోధక్ వ్యవస్థ ను ఏర్పాటు చేసి కులమంటే కుళ్ళు రా మతం అంటే మత్తురా కుల మతాల ఎత్తులో దోపిడీల చిత్తుర అనే విధంగా నినాదించారని వారు తెలియజేశారు. మారుతున్న కాలంతో తో పాటు మనం కూడా మారాలి లేకపోతే అన్ని రంగాల్లో వెనుకబాటు పడుతుం విద్యా వైజ్ఞానిక రంగంలో వెనకబడుతం, అంధకారం లో ఉండిపోయాం, అని ఆనాడే మహాత్మ పూలే చెప్పారు. అయినా నేటి కూడా మనము అంధకారంలో ఉంటే విద్య వైజ్ఞానికంగా ఆలోచించడం లేదు ఇకనైనా మనం మారాలి , ఆలోచించాలి, మహాత్మ పూలే ఆచరణ మనం అనుసరించాలి అని అన్నారు.

కావున మనం అందరం మహనీయుల ఆలోచన దారిలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా డివిజన్ నాయకులు రాజేశ్వర్, రాజన్న, అరవింద్, రామన్నపేట అంబేద్కర్ గ్రామ ప్రధాన కార్యదర్శి బాబురావు, అమీనాపూర్ మాజీ సర్పంచ్ ఆకుల రాజేశ్వర్,ఇరవేణి గణేష్, సత్యం, ఆమోస్,రాజు గౌడ్, గంగాధర్, సూరజ్, ఇస్తారి రాజు, జ్యోతి స్వరూప, పద్మ, సునీత, తదితరులు పాల్గొన్నారు.

# లాభాల లెక్కలపై సింగరేణి వివరణివ్వాలి

**– ఎస్‌సీఈయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు**



గోదావరిఖని: సింగరేణి సంస్థ 2023–24లో గడించిన లాభాలపై గతంలో మాదిరిగానే కరపత్రం రూపంలో కార్మికులకు తెలియజేయాలని ఎస్‌సీఈయూ (సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు అన్నారు. పెద్దపల్లి జిల్లా గోదావరిఖని సింగరేణి ఆర్జీ–1 పరిధిలోని జీడీకే–2వ గనిలో ఫిట్ కార్యదర్శి ఎ.శంకరన్న అధ్యక్షతన శనివారం నిర్వహించిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. సంస్థ ఎంత లాభం ఆర్జించిందనేది, గత సంవత్సరం వివరాలు కలిపి తెలపాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్షంలో ఉండగా 35 శాతం లాభాల వాటా రావాలని డిమాండ్ చేసిన కార్మిక గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు అధికారంలోకి రాగానే 33 శాతానికి ఒప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. పన్నులు పోగా వచ్చిన లాభాల నుంచి వాటా పంచాల్సి ఉండగా.. లాభాల డబ్బుల నుంచి సగం మేర పక్కకు పెట్టి సగాన్ని పంచుతూ 33 శాతం అంటూ గొప్పలు చెప్పుకోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. యాజమాన్యం స్పందించి లాభాలపై కార్మికుల అనుమానాలను నివృత్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆరెపల్లి రాజమౌళి, మెండే శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు తోట నరహరిరావు, బ్రాంచి ఉపాధ్యక్షులు ఎస్‌కె.గౌస్, వంగల రామన్న, పి.శ్రీనివాస రావు, ఎ.శంకరన్న, పి.సమ్మయ్య, బీమా నాయక్, శివ రామరెడ్డి, జంగాపల్లి మల్లేష్, ఈదుల సాగర్, కొండపల్లి కృష్ణ, బొంకూరు సురేష్ తదితరులున్నారు.

# ఔట్ సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు అమలు చేయాలి

**– బిఎల్ టీయూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి–దండి వెంకట్**




కంఠేశ్వర్ :రాష్ట్రంలో ఉన్న ఔట్ సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనం 26వేలు అమలు చేయాలని బి.ఎల్.టి.యు రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.సిద్ధిరాములు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని శివాజీ నగర్ లోగల బహుళజన బీడీ కార్మిక సంఘం రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ..

కేంద్ర రాష్ట్ర, ప్రభుత్వాలు అనుసరిస్తున్న బహుజన కార్మిక వ్యతిరేక విధానాల వల్ల కనీస వేతనాలు అమలు చేయడంలో వివక్ష చూపుతున్నాయని విమర్శించారు.కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక గత పదకొండు సంవత్సరాలుగా కార్మిక వర్గానికి రక్షణ కవచంంగా ఉన్న కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసి బహుజన శ్రామిక వర్గాన్ని పెట్టుబడిదారులకు, కట్టు బానిసలుగా మార్చిందని ఆరోపించారు. అక్టోబర్ లో అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమ పథకాలు అమలు, ఔట్ సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనం 26వేలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనాలు నిర్వహించబోతున్నట్లుగా వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బిఎల్ టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల రాజేందర్, జిల్లా ఉపాధ్యక్షులు సయ్యద్,నగర ప్రధాన కార్యదర్శి గంగా శంకర్, నగర ఉపాధ్యక్షులు విశ్వనాథ్ పాల్గొన్నారు.

# ఆదివాసీ చట్టాలను అమలు చేయాలి: తుడుం దెబ్బ




తాడ్వాయి : ఏజెన్సీలో ఆదివాసి చట్టాలను అమలు చేయాలని తుడుం దెబ్బ జిల్లా ఉపాధ్యక్షులు పాయం కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రం లో తుడుందెబ్బ మండల కమిటీ అధ్యక్షులు మోకాళ్ళ వెంకటేష్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా తుడుందెబ్బ జిల్లా ఉపాధ్యక్షులు పాయం కోటేశ్వరరావు మాట్లాడుతూ.. ములుగు జిల్లా లో 5వ షెడ్యూల్ భూభాగం లో ఆదివాసీ లు నివసిస్తున్న 9 మండలాల లో కోయ, నాయక్ పోడు, చెంచు, రాజ్ గోండు, గుట్ట కోయ లు నివసిస్తున్నరని, ఇట్టి ప్రాంతం లో 1/70, పేసా, చట్టాలను అమలు చేయకుండా నిర్వీర్యం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ షెడ్యూల్ ప్రాంతానికి చైర్మన్ గా ఉన్న కలెక్టర్ కూడా నిర్లక్ష్య వైఖరి వహిస్తున్నారని వారు ఆవేదన చెందారు. ఈ 5వ షెడ్యూల్ భూబాగంలో అక్రమ వలస వాదులు ప్రవేశించి, వనరులను దోపిడీ చేస్తూ, హక్కుల ఉల్లంఘన జరుగుతుంటే, జిల్లా యంత్రాంగ%శీ% పట్టించుకోవడం లేదన్నారు. స్థానికంగా ఉండే తహసీల్దార్, ఎంపీడీఓ, ఎస్సై, ఏవో లకు ఏజెన్సీ చట్టాలు పై అవగాహనా లోపంతో, ఏజెన్సీ చట్టాలు అమలు చేయడం లో నిర్లక్ష్యం వహిస్తున్నారని తెలిపారు. షెడ్యూల్ ప్రాంతానికి చైర్మన్ గా ఉన్న జిల్లా కలెక్టర్ ఏజెన్సీలో చట్టాలు అమలయ్యేలా విధులు నిర్వహిస్తరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్నెబెల్లి గణేష్, నాయకులు కొప్పుల జగన్, గౌరబోయిన మోహన్ రావు, చర్ప రవి, అల్లెం నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# కష్టజీవుల రాజ్యం ఏర్పడితేనే పేదల సమస్యలు తీరుతాయి

**– సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేష్ బాబు**



కంఠేశ్వర్ : కష్టజీవుల రాజ్యం ఏర్పడితేనే పేదల సమస్యలు తీరుతాయి అని సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు అన్నారు. ఈ మేరకు ఆదివారం బహుజన కాలనీ సీపీఐ(ఎం) పార్టీ శాఖ మహాసభ సందర్భంగా పత్తి జెండాను కాలనీవాసులతో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఏ రమేష్ బాబు మాట్లాడుతూ.. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కానీ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కానీ ప్రయోజనాల కోసం పనిచేస్తున్నాయి తప్ప పేద ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు జరపటంలో ఏమాత్రం శ్రద్ధ చూపటం లేదని ఫలితంగా నిత్యవసర సరుకులు ధరలు పెరగటంతో ప్రజల ఆదాయాలు పెరగకపోవటంతో పేదరికం మరింత పెరుగుతున్నదని అన్నారు. నిరుద్యోగం తాండవిస్తుందని ఆదాయాలు పడిపోతున్నాయని మరొకవైపు ప్రపంచంలోకెల్లా అత్యంత ధనవంతులు మనవారే ఉంటున్నారని దీనివల్ల దేశంలో పేదవారు మరింత పేదలుగా దాని ధనికులు అత్యంత ధనవంతులుగా మరి ప్రజల కష్టాలు పెరుగుతున్నాయని మారాలంటే కష్టజీవుల రాజ్యం ఏర్పడితే తప్ప సమస్యలు పరిష్కారం కావని అందుకొరకు పేద ప్రజలందరూ కుల ,మత, ప్రాంతాలకు అతీతంగా ఐక్యంగా పోరాటాలు నిర్వహించి ప్రజా వ్యతిరేక ప్రభుత్వాలను గజదించి కష్టజీవుల రాజ్యం అధికారంలోకి తెచ్చుకోవటమే ఏకైక మార్గమని ఆయన అన్నారు. అందుకొరకు తక్షణ సమస్యల పరిష్కారం తో పాటు దీర్ఘకాలిక సమస్యల కోసం అష్ట జీవులను ఐక్యం చేయాలని పిలుపునిచ్చారు. గత మూడు సంవత్సరాలు కాలంలో పార్టీ నిర్వహించిన ఉద్యమాలను సమీక్షించుకొని భవిష్యత్తు ఉద్యమ కార్యచరణ రూపొందించుకోవడం కొరకు వార్డు స్థాయి నుండి అఖిలభారత స్థాయి వరకు మహాసభలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో సిసీపీఐ(ఎం)పిఎం జిల్లా కమిటీ సభ్యురాలు సుజాత, భోజన కాలనీ శాఖ సభ్యులు రజియా, పద్మ, అలీ భాయ్, రిజ్వాన్ , పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.

# బావ ప్రకటన నైపుణ్యం ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది..




ఆర్మూర్ : భావ ప్రకటన నైపుణ్యం ఆత్మ విశ్వాసాన్ని పెంచుతుంది అని పట్టణంలోని ఆక్స్ఫర్డ్ పాఠశాల కరస్పాండెంట్ మానస గణేష్ అన్నారు. పట్టణ శివారు లోని గాంధీ నగర్ పాఠశాల లో ఆదివారం నిర్వహించిన ” కాన్ఫిడెన్స్ త్రూ కమ్యూనికేషన్ %–% భావ ప్రకటన నైపుణ్యంతో ఆత్మ విశ్వాసం” అనే కార్యక్రమం నిర్వహించినారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భావ ప్రకటన నైపుణ్యం ఆత్మ విశ్వాసాన్ని పెంచుతుందని అన్నారు. భయాన్ని వీడి ఒక సమూహములోగాని ఒక స్టేజ్ మీద గాని ధైర్యంగా మాట్లాడినప్పుడు తమ ఆత్మ గౌరవం పెరుగుతుందని ఆయన అన్నారు. విద్యార్థుల్లోని బిడియాన్ని ఆత్మ న్యూనతా భావాన్ని తొలగించి వారిలో ధైర్యాన్ని నింపి వారి యొక్క ఆత్మ విశ్వాసాన్ని పెంచడానికి ఇలాంటి శిక్షణా కార్యక్రమాలను పాఠశాలలో నిర్వహిస్తున్నామని అయన అన్నారు. ఇలాంటి కార్యక్రమాలను సద్వినియోగ పరుచుకుని విద్యార్థులు భవిష్యత్తులో గొప్ప వక్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. పాఠశాల పాలనాధికారిని పద్మ మాట్లాడుతూ అభ్యాసంతో అందరికీ పరిపూర్ణత సాధ్యమవుతుందని అన్నారు. కావున శిక్షణలో నేర్చుకున్న మెలుకువలను క్రమం తప్పకుండ నిరవధికంగా అభ్యాసం చేయాలని విద్యార్థులకు సూచించారు. మనోధైర్యాన్ని పెంచడానికి స్టేజ్ పైన ఉపన్యసించే ధైర్యాన్ని నేర్పడానికి ఆంగ్లంలో భాష నైపుణ్యాలను పెంచడానికి నలుగురిలో ధైర్యంగా మాట్లాడే తత్వాన్ని పెంచడానికి విద్యార్థుల కొరకు ఈ వర్క్ షాప్ ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె అన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఆంగ్లంలో వెనుకబడి ఉన్న కారణంగా వారు మాట్లాడడానికి వెనకంజ వేస్తారని అటువంటి విద్యార్థులకు ఈ వర్క్ షాప్ చాలా బాగా ఉపయోగపడుతుందని ఆమె అన్నారు. ఈ వర్క్ షాప్ లో కొందరు విద్యార్థులు చురుకుగా పాల్గొని వివిధ అంశాల పైన అప్పటికప్పుడే స్టేజ్ పైన మాట్లాడి అందరిని ఆశ్చర్యపరిచారు. వర్క్ షాప్ తర్వాత నిర్వహించిన ఉపన్యాస పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేసినారు . ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# చేనేత కార్మికులకు అండగా రాష్ట్రప్రభుత్వం..

**– ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**




వేములవాడ: చేనేత కార్మికులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం ఉంటుందని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు.. వేములవాడ పట్టణంలో చేనేత పారిశ్రామికుల సహకార ఉత్పత్తి %డ% విక్రయ సంఘం లిమిటెడ్ వారి 91 వ సర్వసభ్య సమావేశానికి ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల త్రిఫ్ట్ ఫండ్ పథకంలో భాగంగా విడుదల చేసిన 25 లక్షల బకాయిలు ఉత్తర్వులను వారికి అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో రైతన్నలకు, నేతన్నలకు ఎంతో ప్రాధాన్యత ఉందని పేర్కొన్నారు. ఆ రోజుల్లో వైయస్ రాజశేఖర్ రెడ్డి చేనేత రంగానికి చేయూతను అందించారని తెలిపారు.

కరెంటు సబ్సిడీ ఇవ్వడంతో పాటు, చేనేత కార్మికులకు అంత్యోదయ కార్డులు ఇవ్వడం జరిగిందని అన్నారు. త్రిఫ్ట్ ఫండ్ పథకంలో భాగంగా నేతన్నలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా 90 కోట్లు విడుదల చేశారని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రాష్ట్రం లోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ అఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ ప్రారంభం చెసి అందులోని 60 సీట్లలో రాజన్న సిరిసిల్ల జిల్లా నుంచి 12 మంది విద్యార్థులు ఎంపిక కబడ్డారని తెలిపారు.మహిళా సంఘ గ్రూపులలోని 63 లక్షల సభ్యులకు సుమారు 8 కోట్ల పై చిలుకు మీటర్ల వస్త్రాన్ని ఒక్కొక్కరికి 2 చీరల చొప్పున ఇవ్వాలని నిర్ణయంచినట్లు వెల్లడించారు.చేనేత సహకార సంఘాన్ని బలోపేతం చేయడంలో సంఘ సభ్యులు ఏ నిర్ణయం తీసుకున్న అండగా ఉంటానని పేర్కొన్నారు. త్వరలోనే యారన్ డిపో ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏ డి ఈ సాగర్, సంఘ సభ్యులు తదితరులు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**